
www.prajadeevena.com
ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...
నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 144 | బుధవారం | 25 మార్చి 2026 | పేజీలు : 04 వెల ₹5

మనశ్శాంతి అంటే మనలోపల ఉం డే స్థిరత్వం మరియు నిశ్శబ్దం. మ నసు ప్రశాంతంగా ఉన్నప్పుడు, హృదయం సంతృప్తిగా ఉన్నప్పు డు ఇది లభిస్తుంది. నిశ్శబ్దం, ధ్యా నం మరియు జాగరూకత ద్వారా మనం ఈ నిశ్చలతతో అనుసం ధా నం అవుతాము. అదే మనశ్శాంతి తో, ప్రేమ మరియు సామరస్యం స హజంగా ప్రపంచంలోకి ప్రవహిస్తా యి. ధనవంతుడు మాత్రమే ఇత రులను కూడా ధనవంతులుగా చే యగలడు. స్వేచ్ఛాజీవి మాత్రమే ఇతరులకు స్వేచ్ఛను ఇవ్వగలడు. భక్తుడు మాత్రమే ఇతరులలో భక్తి ని సృష్టించగలడు. భగవత్ ప్రేమ లో లీనమైన వ్యక్తి ఇతరులను కూ డా అలాగే చేస్తాడు. మీలో ఏది ఉందో, దాన్నే ఇతరులు పొందుతా రు మరియు మీరు ఇతరులలో కూ డా అదే చూస్తారు. ఒక్క వ్యక్తి స మాధి అనుభవాన్ని పొందితే, అత ను అందరికీ ఆనందాన్ని పంచు తాడు. ఒక వ్యక్తిలోని సమాధి అ నుభవం కేవలం ఆ వ్యక్తికే పరిమి తం కాదు, అది చుట్టూ వ్యాపి స్తుం ది. అదేవిధంగా, ఒక వ్యక్తి పొందిన సమాధి అనుభవం అతని చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరికీ ఆనందాన్ని, సంతోషాన్ని తీసుకురాగలదు. అం దువల్ల, ధ్యానం ద్వారా మీరు మీ చుట్టూ సానుకూల ప్రకంపనలను (కంపనాలను) వెలువరిస్తున్నారు.


- గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ జీ



# అమెరికా ఆపినా.. మేము ఆగము

యుద్ధానికి కాస్త విరామం ఇస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించినా.. ఇజ్రాయెల్, ఇరాన్ దాడులు కొనసాగాయి. ఇరాన్‌లోని టెహ్రాన్, ఇస్ఫహాన్ సహా కీలక ప్రాంతాలపై ఇజ్రాయెల్ యుద్ధ విమానాలతో విరుచుకుపడింది. మంగళవారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు టెహ్రాన్‌లో పేలుళ్లు వినిపిస్తూనే ఉన్నాయి.





04

## యుద్ధంపై మోడీతో ట్రంప్

యుద్ధం చేద్దామన్నది మీరే కదా హెగ్సెత్! : ట్రంప్



# సమర్థవంతంగా సంక్షోభాన్ని ఎదుర్కొందాం

గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్, నిల్వలపై రాష్ట్రాలు నిరంతరం నిఘా పెట్టాలి

రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రకటన

04

# దక్షిణాది ఉనికికి ఉపద్రవం

## దక్షిణ భారతానికి పొంచిఉన్న ప్రమాదం

## ఏ గణాంకాల ప్రకారం 50 శాతం పెంపు

దక్షిణాది అవసరం లేని కేంద్ర పాలన దిశగా కుట్ర

ఉత్తరాది కోసమే లోక్‌సభ నియోజకవర్గాల పెంపు

బీజేపీలోనూ దక్షిణాది వివక్షే.. సొంత నేతలకే అవమానం

హోంశాఖ వంటి పదవులు దక్షిణాదికి ఎందుకివ్వరు?

వెంకయ్య నాయుడిని రాష్ట్రపతిని ఎందుకు చేయలేదు?

పార్టీ కోసం పనిచేసిన వ్యక్తిని ఢిల్లీ నుంచి ఎందుకు పంపించేశారు?

ఢిల్లీలో జరిగిన చర్చా కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి



**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య ఉద్దేశపూర్వకంగానే అంతరాన్ని పెంచుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేంద్రం ప్రతిపాదించిన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన దక్షిణాది రాష్ట్రాల ఉనికిని దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన సీట్లను పెంచితే అభివృద్ధి చెందుతున్న దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర

మిగతా 2 లో



# మతం మారితే ఎస్సీ కులహోదా వర్తించదు

## వారికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం వర్తించదు

హిందూ, సిక్కు, బౌద్ధులకు మాత్రమే ఎస్సీహోదా

మరే మతంలోకి వెళ్లినా షెడ్యూల్డ్ కుల హోదా ఉండదు

1950 నాటి రాజ్యాంగ ఉత్తర్వులు చెబుతున్నది ఇదే

దీని నుంచి ఎవరికీ మినహాయింపు ఉండదు

క్రైస్తవ మతంలో కుల వ్యవస్థకు తావు లేదు

ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం కోర్టు

02

షెడ్యూల్డ్ కులాల(ఎస్సీ)కు చెందిన వ్యక్తి క్రైస్తవ మతంలోకి మారితే.. అతడి ఎస్సీ హోదా తక్షణమే పూర్తిగా రద్దవుతుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. తాను ఎస్సీనని అతడు చెప్పుకోజాలడని.. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అతడికి వర్తించదని సంచలన తీర్పు ఇచ్చింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గత ఏడాది ఏప్రిల్ 30న వెలువరించిన తీర్పును జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్‌వీ అంజారియాతో కూడిన ధర్మాసనం మంగళవారం సమర్థించింది.



02

# వణికించిన వడగండ్ల వాన

## రహదారులు జలమయం..

షేక్‌పేటలో అత్యధికంగా 5.1 సెం.మీ

నేడు, రేపు తేలికపాటి వర్షాలు

హైదరాబాద్ నగరంలో అరగంట కురిసిన భారీ వర్షం.. పలు ప్రాంతాలను ఆగం చేసింది. మంగళవారం రాత్రి కురిసిన వడగళ్లవానతో పలు ప్రాంతాల్లో ప్రధాన రహదారులు చెరువులను తలపించాయి.

# అసెంబ్లీలో గాంధీ వర్సెస్ గాడ్సే



గాంధీని చంపిన గాడ్సేను పొగిడింది బీజేపీనే

గాడ్సే... ఆర్ఎస్ఎస్ సభ్యుడు

మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, వాకిటి, పొన్నం

అవును.. గాంధీని చంపింది గాడ్సేనే..

కానీ ఆయనకు ఆర్ఎస్ఎస్‌తో సంబంధం లేదు: ఏలేటి

02



# మోయలేని భారం మోపారు

## టీఆర్ఎస్ అప్పులు గుదిబండలా మారాయి

ఇప్పుడు 66,545 కోట్లకు చేరాయి

ఈ వాస్తవాలు చెబితే బీఆర్ఎస్ సభ్యులు బడ్జెట్ పుస్తకాన్ని చింపి వాకౌట్ చేశారు

అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చకు భట్టి సమాధానం

02





# గ్యాస్ కొరతపై పాలకుల దోబూచులాట

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

గ్యాస్ కొరతపై గన్‌పార్క్ వద్ద నిరసన

ప్లకార్డులతో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నినాదాలు

03

## ఆరుగ్యారంటీల అంతుచూస్తాం

చట్టబద్ధత కల్పించేవరకు వదిలిపెట్టం

టీడీఆర్ ఓ పెద్ద కుంభకోణం

మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్

# అసెంబ్లీలో గాంధీ వర్సెస్ గాడ్సే

**గాంధీని చంపిన గాడ్సేను పొగిడింది బీజేపీనే గాడ్సే... ఆర్ఎస్ఎస్ సభ్యుడు**

**మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, వాకిటి, పొన్నం**

**అవును.. గాంధీని చంపింది గాడ్సేనే..**

**కానీ ఆయనకు ఆర్ఎస్ఎస్‌తో సంబంధం లేదు: ఏలేటి**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** శాసనసభలో గాంధీ వర్సెస్ గాడ్సేపై మంత్రులు, బీజేపీ నేతల మధ్య మంగళవారం వాడీవేడి చర్చ జరిగింది. వీబీజీరామ్‌జీ పథకం ప్రవేశపెట్టిన తర్వాత ఉపాధి హామీ రోజుల సంఖ్య పెరిగిందని బీజేపీపక్ష నేత ఏలేటి మహేశ్వరరెడ్డి అన్నారు. అలాగే కేంద్రం నుంచి తెలంగాణకు రూ.13 లక్షల కోట్లు విడుదలయ్యాయని తెలిపారు. ఆయన వ్యాఖ్యలపై మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. చరిత్రలో గాంధీ పేరును తుడిచే ప్రయత్నంలో భాగంగానే మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం పేరును కేంద్రంలోని బీజేపీ సర్కారు మార్చిందని మంత్రి సీతక్క మండిపడ్డారు. ప్రపంచమంతా పొగిడే త్యాగమూర్తి గాంధీని ఆర్ఎస్ఎస్ నేత గాడ్సే కాల్చి చంపారని ఆమె ఆరోపించారు. గాడ్సేకు నివాళులర్పించిన చరిత్ర బీజేపీదని విమర్శించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. అన్ని రాష్ట్రాలకిచ్చినట్లు తెలంగాణకు కేంద్ర నిధుల వాటా ఇచ్చిందని, ప్రత్యేకంగా ఇచ్చిందేమీ లేదన్నారు. పొరుగున ఉన్న ఏపీ నిధులు తీసుకెళ్తుంటే.. మన ఎంపీలు ముద్దపప్పుల్లా ఉన్నారని పొన్నం విమర్శించారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. గాంధీని చంపిన గాడ్సేను పొగిడింది బీజేపీ కాదా అని ప్రశ్నించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. 12 సంవత్సరాల్లో రాష్ట్ర ప్రజలు పన్నుల రూపేణా కేంద్రానికి రూ.60 లక్షల కోట్లు చెల్లించారని, రాష్ట్రానికి పన్నురూపేణా రావాల్సిన నిధులపై రాద్ధాంతం చేయడమేంటని మండిపడ్డారు. అయితే తాను బడ్జెట్‌పై లేవనెత్తిన అంశాలకు సమాధానం చెప్పలేకనే అధికార కాంగ్రెస్ నేతలు గాంధీ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారని ఏలేటి ఆక్షేపించారు. గాంధీని హత్య చేసింది గాడ్సేనని, కానీ ఆయనకు ఆర్ఎస్ఎస్‌కు ఎటువంటి సంబంధం లేదన్నారు. శాసనసభలో ప్రవేశపెట్టింది చీటింగ్ బడ్జెట్, మోసపూరిత బడ్జెట్ అని, ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. బడ్జెట్‌లో అనేక తప్పిదాలున్నాయని, నిరూపించడానికి సిద్ధం అని ప్రకటించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా బీజేపీ తరపున ఆయన మాట్లాడారు. బడ్జెట్‌పై ఏలేటి వ్యాఖ్యలను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తప్పుపట్టారు. నాలుగు కోట్ల ప్రజలతో ముడిపడిన బడ్జెట్‌ను ఏ విధంగా చీటింగ్ బడ్జెట్ అంటారని ఆక్షేపిస్తూ.. ఈ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కోరారు. ఆ వ్యాఖ్యలను రికార్డులనుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

### శాసనసభకు ఐదుగురు మంత్రులే హాజరు!

శాసనసభ సమావేశాల్లో సభ్యులంతా తప్పకుండా పాల్గొనాలని, అవసరమైతే హాజరు కూడా తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి పలుమార్లు చెబుతున్నా.. సభ్యుల్లో మాత్రం మార్పు రావడంలేదు. మంగళవారం ఉదయం 10.05 గంటలకు సభ ప్రారంభమవగా, 11 గంటల వరకు, అంటే దాదాపు గంట పాటు సభలో 5 గురు మంత్రులతో పాటు కొద్దిమంది అధికార, ప్రతిపక్ష సభ్యులు మాత్రమే ఉన్నారు.

# హైదరాబాద్‌లో బాంబు వేస్తే అంతా ఖతం

**ఐటీ కంపెనీలు ఉద్యోగుల రక్తం పీలుస్తున్నాయి**

**పాలకులకు ఏటీఎంలుగా సాగునీటి ప్రాజెక్టులు**

**శాసనసభలో ఎమ్మెల్యే కూనంనేని**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** 'అభివృద్ధి అంతా హైదరాబాద్‌లోనే కేంద్రీకృతమై ఉంది. వికేంద్రీకరణ జరగాలి. అభివృద్ధి అన్ని జిల్లా కేంద్రాలకు విస్తరించాలి' అని సీపీఐ శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు కోరారు. 'ఇప్పుడు యుద్ధాల కాలం నడుస్తోంది. ఎవరైనా ఇక్కడ ఒక్క బాంబు వేస్తే హైదరాబాద్ అంతా ఖతమవుతుంది' అన్నారు. బడ్జెట్‌పై చర్చలో ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో అత్యధికులకు ఉపాధి కల్పిస్తున్న ఐటీ రంగంపై ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడంతో కంపెనీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని.. ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని, కంపెనీలు ఉద్యోగుల రక్తం పీలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి, ఆర్టీసీలను ప్రైవేటుపరం చేయాలన్న ఆలోచన కనిపిస్తోందని చెప్పారు. సింగరేణిలో ఒక్కో విభాగం ప్రైవేటుకు అప్పగిస్తున్నారని, ఇప్పుడు బొగ్గు సేకరణ సైతం ప్రైవేటుపరం చేశారన్నారు. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టి అంతా ప్రైవేటుకే అప్పగిస్తున్నారని తెలిపారు. వైఎస్సార్ కాలంలో జలయజ్ఞం పేరుతో ప్రారంభమైన నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాలు పాలకులకు ఏటీఎంలుగా మారుతున్నాయని, అనేక ఏళ్లుగా సాగుతున్న ప్రాజెక్టులను ఎప్పుడు పూర్తిచేస్తారని ప్రశ్నించారు. ఇప్పుడున్న ప్రాజెక్టులన్నీ పూర్తిచేయాలంటే రూ.2లక్షల కోట్లు అవసరమవుతాయని, బడ్జెట్‌లో రూ.22,966 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రైతులకు మేలు కలిగించేందుకు ఉద్దేశించిన భారీ ప్రాజెక్టు అని, దీనికి దేవుడి పేరు పెట్టినందున పేరు పవిత్రతను కాపాడాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శలు చేయవద్దన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ లక్ష్యాలన్నీ ఆచరణ సాధ్యమేనన్నారు.

# దక్షిణాది ఉనికికి ఉపద్రవం

మొదటి పేజీ తరువాయి

అన్యాయం జరుగుతుందని.. దీనిపై ఉమ్మడి పోరాటానికి దక్షిణాది రాష్ట్రాల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 50శాతం సీట్ల పెంపు వెనుక భారీ రాజకీయ కుట్ర ఉందని ఆరోపించారు. ఉత్తరాది రాష్ట్రాల్లో భారీగా సీట్లు పెంచడం ద్వారా.. దక్షిణాది రాష్ట్రాల మద్దతు ఏమాత్రం అవసరం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగేలా బీజేపీ వ్యూహరచన చేస్తోందని పేర్కొన్నారు. దీనితో జాతీయ రాజకీయాల్లో దక్షిణాది నేతల ప్రాతినిధ్యం, ప్రభావం నామమాత్రంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతమున్న నిష్పత్తి ప్రకారమే సీట్ల పెంపు జరగాలే తప్ప, దక్షిణాదిని శిక్షించేలా ఉండకూడదని స్పష్టం చేశారు. జాతీయ రాజకీయాల్లో దక్షిణాది నేతలను బీజేపీ ఉద్దేశపూర్వకంగానే పక్కన పెడుతోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. "సీనియర్ నేత వెంకయ్యనాయుడిని ఢిల్లీ నుంచి ఎందుకు ఖాళీ చేయించారు? ఆయనను ఎందుకు రాష్ట్రపతి చేయలేదు? మొదటి నుంచీ పార్టీలో ఉన్న దక్షిణాది నేతలకు కేంద్ర హోం శాఖ వంటి కీలక పదవులు ఎందుకు ఇవ్వడం లేదు?" అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ హయాంలో టాప్-10 పదవుల్లో దక్షిణాది వారికి చోటు దక్కలేదని, ఇది రాజకీయ వివక్షకు నిదర్శనం కాదా? అని నిలదీశారు.



### సబర్మతికి సహకారం.. మూసీకి అడ్డంకులా?

తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడంలో బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని రేవంత్ విమర్శించారు. మోదీ దేశానికి ప్రధానిలా కాకుండా కేవలం గుజరాత్‌కు బ్రాండ్ అంబాసిడర్‌లా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్త మెచ్చుకుంటారని.. హైదరాబాద్‌లో మూసీ ప్రాజెక్టు చేపడుతుంటే అడ్డుకుంటుండటం ఏ రకమైన న్యాయమని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిందని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. తాము ఆర్థిక వనరుల కొరత ఉన్నా ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో అటు బీఆర్ఎస్ను, ఇటు బీజేపీని రెండింటినీ ఓడించి తీరుతామని చెప్పారు. తెలంగాణలో ఉన్న సంప్రదాయం ప్రకారం.. ప్రజలు తనకు 2024 నుంచి 2034 వరకు అవకాశం ఇస్తారని పేర్కొన్నారు. కాగా, తెలంగాణ నుంచి కాంగ్రెస్ తరఫున రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ ఇచ్చిన తేనీటి విందుకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, సురేశ్ షెట్కార్, రఘువీర్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, కాంగ్రెస్ నేత రోహిన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నేడు గుంటూరుకు సీఎం రేవంత్

సీఎం రేవంత్ రెడ్డి బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లనున్నారు. తెలుగుదేశం పార్టీ పొన్నూరు శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్రకుమార్ కుమార్తె వివాహం గుంటూరులో జరగనుంది. ఈ వివాహానికి సీఎం హాజరుకానున్నారు. ఉదయం గుంటూరు వెళ్లనున్న సీఎం మధ్యాహ్నం 12.30 గంటలకు తిరిగి హైదరాబాద్ చేరుకుని శాసనసభ సమావేశాల్లో పాల్గొంటారు.

# మోయలేని భారం మోపారు

**మోయలేనంత భారం మోపిపోయారు**

**2014-15లో రూ.7,254 కోట్ల చెల్లింపులు ఉండేవి..**

**ఇప్పుడు 66,545 కోట్లకు చేరాయి**

**ఈ వాస్తవాలు చెబితే బీఆర్ఎస్ సభ్యులు బడ్జెట్ పుస్తకాన్ని చింపి వాకౌట్ చేశారు**

**అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చకు భట్టి సమాధానం**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన బీఆర్ఎస్.. అప్పుల భారాన్ని మోపి పోయిందని, ఇప్పుడా అప్పులను తాము చెల్లించాల్సి వస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అప్పులను తిరిగి చెల్లిస్తూ తాము ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధి పనులు చేపడుతూ, పథకాలు అమలు చేస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. దీనిని చూసి ఓర్వలేక బడ్జెట్ కాపీలను చింపి, చెవుల్లో పెట్టుకుని, సభ నుంచి వాకౌట్ చేసి వెళ్లిపోవడం ద్వారా ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని అవమానించారని ధ్వజమెత్తారు. 2026-27 బడ్జెట్‌పై శాసనసభలో జరిగిన చర్చకు భట్టి సమాధానమిచ్చారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా అన్ని పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రాజీవ్ యువ వికాసం పథకాలకు నిధులను కేటాయించామన్నారు. "2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ వాళ్లు పరిపాలించారు. 2014-15లో అసలు, వడ్డీ కింద రూ.7,254 కోట్ల చెల్లింపులు ఉండేవి. కానీ ఇప్పుడా చెల్లింపులు రూ.66,545 కోట్లకు చేరాయి. ఇలా రాష్ట్రంపై మోయలేనంత భారాన్ని మోపిపోయారు. ఈ అప్పులను రాష్ట్ర ప్రయోజనాల కోసం ఖర్చు పెట్టారా అంటే... కాళేశ్వరానికి పెట్టారు. అది ఏమైందో అందరూ చూశారు. తెచ్చిన అప్పులు రాష్ట్రానికి గుదిబండలా తయారయ్యాయి. ఈ మూడేళ్లలో మొత్తంగా మేము రూ.1,59,165 కోట్ల అప్పు తెస్తే... అసలు, వడ్డీల కింద మేము చెల్లించిన సొమ్ము రూ.1,85.090 కోట్లు. ఇదీ రాష్ట్ర ప్రభుత్వ పరిస్థితి. ఇవన్నీ కడుతూనే ఇరిగేషన్, రోడ్లు, స్కూళ్లు, హైదరాబాద్ అభివృద్ధికి, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు నిధులిస్తున్నాం. ఈ లెక్కలు, వాస్తవాలను బయటపడితే బీఆర్ఎస్ సభ్యులు జీర్ణం చేసుకోలేక... సమాధానం చెప్పలేక బడ్జెట్ పుస్తకం చింపి బయటకు వెళ్లిపోయారు. బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక, పరిపాలన వ్యవస్థలను ధ్వంసం చేశారు"ని భట్టి అన్నారు.



### వాస్తవిక దృష్టితో బడ్జెట్ పెట్టాం

వాస్తవిక దృష్టితో, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి వీలుగా బడ్జెట్ ప్రవేశపెట్టామని భట్టి చెప్పారు. రైతు భరోసా, చేయూత, మహాలక్ష్మి, గృహజ్యోతి, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు, ఎల్పీజీ సిలిండర్, బియ్యం సబ్సిడీ, డైట్ చార్జీలు వంటి పథకాలకు రూ.50 వేల కోట్ల వరకు కేటాయించామన్నారు. రూ.20,617 కోట్లతో రుణ మాఫీ పథకం అమలు చేశామని చెప్పారు. 'బీజేపీ సభ్యులు చీటింగ్ బడ్జెట్ అంటున్నారు. కుటుంబాలకు రూ.5 లక్షల బీమా ఇవ్వడం, పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్ పెట్టడం, స్కిల్ యూనివర్సిటీ, ఏటీసీలకు నిధులు కేటాయించడం, ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వడం చీటింగ్ అవుతుందా?' అని భట్టి ప్రశ్నించారు

# వణికించిన వడగండ్ల వాన




**రహదారులు జలమయం..**

**షేక్‌పేటలో అత్యధికంగా 5.1 సెం.మీ**

**నేడు, రేపు తేలికపాటి వర్షాలు**

హైదరాబాద్ నగరంలో అరగంట కురిసిన భారీ వర్షం.. పలు ప్రాంతాలను ఆగం చేసింది. మంగళవారం రాత్రి కురిసిన వడగళ్లవానతో పలు ప్రాంతాల్లో ప్రధాన రహదారులు చెరువులను తలపించాయి. షేక్‌పేటలో అత్యధికంగా 5.1 సెం.మీ, గచ్చిబౌలిలో 3.6 సెం.మీ వర్షం కురిసింది. 15-20 నిమిషాల పాటు షేక్‌పేట, మెహిదీపట్నం, రాజేంద్రనగర్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో వడగళ్ల వాన కురిసింది. 30 నిమిషాలపాటు కురిసిన భారీవర్షంతో ఐటీ కారిడార్ రాయదుర్గం, గచ్చిబౌలి, కొండాపూర్, ఎర్రగడ్డ, అమీర్‌పేట ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్‌జాం సమస్యలు తలెత్తాయి. గచ్చిబౌలిలో ఈదురుగాలులకు భారీ వృక్షం నేలకూలడంతో కారు, ద్విచక్రవాహనాలు ధ్వంసమయ్యాయి. షేక్‌పేట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, సికింద్రాబాద్, కూకట్‌పల్లి ప్రాంతాల్లో ప్రధాన రహదారులపై మోకాలి లోతు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఈదురుగాలులతో చెట్లకొమ్మలు విద్యుత్‌తీగలపై పడి వెంగళ్‌రావునగర్, మధురానగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు నెలకొన్నాయి. పహాడీషరీఫ్ ముదిరాజ్ కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫ్యూజ్ వేస్తుండగా విద్యుత్ కార్మికుడు లక్ష్మణ్ కరెంట్ షాక్‌తో మృతి చెందాడు. ఈదురుగాలులకు హైదరాబాద్‌లో 21 చోట్ల చెట్లు పడిపోగా వాటిని హైడ్రా బృందాలు తొలగించాయి. 11 చోట్ల రహదారులపై నీరు



నిలిచిపోయిందనే ఫిర్యాదులందాయి. గచ్చిబౌలి డీఎల్ఎఫ్ రోడ్డులో రహదారి మధ్యన డివైడర్ మీద ఉన్న కరెంట్ స్తంభంపై చెట్టు పడిపోవడంతో ట్రాఫిక్ జాం అయింది. హైడ్రా డీఆర్ఎఫ్ బృందాలు దాన్ని తొలగించాయి. గుడిమల్కాపూర్, యూస్ఫగూడ ప్రాంతాల్లో చెట్లు పడిపోగా వాటిని హైడ్రా బృందాలు తొలగించాయి. కామారెడ్డి జిల్లాలో మంగళవారం సాయంత్రం వడగండ్ల వర్షం కురిసింది. పలుచోట్ల ఈదురుగాలులతో వర్షం పడింది. కామారెడ్డి మునిసిపల్ పరిధిలోని రామేశ్వర్‌పల్లిలో కర్రెగొల్ల లింబాద్రికి చెందిన రెండు గేదెలు పిడుగు పాటుతో మృతి చెందాయి. కామారెడ్డితో పాటు దోమకొండ, భిక్కనూరు, రామారెడ్డి, సదాశివనగర్, రాజంపేట తదితర మండలాల్లో దాదాపు అరగంట పాటు భారీ వర్షం కురిసింది. కొన్నిచోట్ల వడగండ్ల వర్షం కురవడంతో మొక్కజొన్న, జొన్న వరి పంటలకు నష్టం వాటిల్లింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వీర్నపల్లి, చందుర్తి మండలాల్లో మంగళవారం వడగళ్ల వర్షం కురిసింది. వంద ఎకరాల్లో వరి పంట దెబ్బతిందని రైతులు తెలిపారు.

### నేడు, రేపు తేలికపాటి వర్షాలు

తెలంగాణలో బుధ, గురువారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ఒకటి రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రానున్న బుధవారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు, హన్మకొండ, జనగాం, వరంగల్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మహబూబాబాద్ జిల్లా గార్లలో 13 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# గ్యాస్ కొరతపై పాలకుల దోబూచులాట

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**గ్యాస్ కొరతపై గన్‌పార్క్ వద్ద నిరసన**

**ప్లకార్డులతో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నినాదాలు**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** 'గ్యాస్ కొరత లేదని కేంద్ర ప్రభుత్వం బుకాయిస్తుంటే.. సప్లయ్ లేదని తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నది' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆంబోతుల కొట్లాటలో లేగలు బలైన చందంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నాటకాలకు సామాన్యులు బలైపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మంగళవారం గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి గ్యాస్ కొరతపై నిరసనకు దిగారు. 'కేంద్రం చెబుతుంది కొరతలేదు.. రాష్ట్రం అంటుందిసప్లయ్‌లేదు.. నాటకాలు ఆపండి.. గ్యాస్ కొరత తీర్చండి' అంటూ నినాదాలు చేశారు. ప్లకార్డులను ప్రదర్శిస్తూ అసెంబ్లీలోనికి వెళ్లారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత గ్యాస్ సిలిండర్ కోసం ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని పేర్కొన్నారు. పనులు బంద్‌పెట్టి గ్యాస్ ఏజెన్సీల వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొన్నదని వాపోయారు. ఇప్పటికైనా మోదీ, రేవంత్ ప్రభుత్వాలు కండ్లు తెరిచి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని ఎల్‌పీజీ గ్యాస్‌ను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.




### ప్రశ్నించే గొంతులపై కాంగ్రెస్ కత్తి

ప్రశ్నించే గొంతులను నొక్కుతూ కాంగ్రెస్ సర్కార్ కక్ష సాధిస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఎప్పుడని, పింఛన్లు ఎప్పుడు పెంచుతారని ప్రశ్నించిన విద్యార్థులు, నిరుద్యోగులు, దివ్యాంగుల గొంతులు నొక్కుతుందని ధ్వజమెత్తారు. హామీలు అమలు చేయాలని అసెంబ్లీ ముట్టడికి యత్నించిన బీఆర్ఎస్వీ నాయకుల అరెస్ట్ దుర్మార్గమని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలన ఎమర్జెన్సీని తలపిస్తున్నదని ఆరోపించారు. 127 మంది గురుకుల విద్యార్థులు మరణించినా సీఎం రేవంత్‌రెడ్డికి చీమకుట్టినట్టయినా లేదని, కనీసం దీనిపై ఇంతవరకు స్పందించిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. పిల్లల భవిష్యత్తుపై వారి తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. స్కాలర్‌షిప్, ఫీజు బకాయిలు విడుదల చేయాలని, అరెస్ట్ చేసిన బీఆర్ఎస్వీ నాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు

## దివ్యాంగుల పింఛన్ పెంచాల్సిందే!

**బీఆర్ఎస్వీ నాయకుల అరెస్ట్ దుర్మార్గం: కేటీఆర్**

దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంచుతామని అసెంబ్లీ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ దగా చేసింది. వారి పింఛన్ సొమ్ము పెంచేదాకా సర్కార్‌ను వదలబోము. వారికిచ్చిన ఇతర హామీలన్నింటినీ నెరవేర్చేదాకా బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. అసెంబ్లీ బయట దివ్యాంగుల కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో పలువురు దివ్యాంగులు కేటీఆర్‌ను కలిశారు. వినతిపత్రం అందజేసి కాంగ్రెస్ సర్కార్ చేసిన మోసాలను వివరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో దివ్యాంగుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశామని చెప్పారు. డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, సంక్షేమ పథకాల కేటాయింపులో ప్రత్యేక కోటా వర్తింపజేశామని గుర్తుచేశారు. కానీ, దివ్యాంగులకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని, బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తామని కాంగ్రెస్ హామీలిచ్చి ఓట్లను కొల్లగొట్టిందని తెలిపారు. గద్దెనెక్కి రెండున్నరేండ్లు అవుతున్నా పట్టించుకోవడంలేదని విమర్శించారు. గోడు వెళ్లబోసుకొనేందుకు వచ్చిన వారిని అసెంబ్లీలోకి అనుమతించక పోవడంతో రోడ్డుపైనే వారిని కలిసి వినతిపత్రం తీసుకొన్నామని చెప్పారు. దివ్యాంగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా అసెంబ్లీ లోపల, బయట పోరాటం చేస్తామని వారికి భరోసా ఇచ్చారు. బుధవారం ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న దివ్యాంగుల నిరసన దీక్షకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ ప్రకటించారు.

## ఆరుగ్యారంటీల అంతుచూస్తాం

**టీడీఆర్ ఓ పెద్ద కుంభకోణం ..మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్**

**హైదరాబాద్, మార్చి 24 :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టి మళ్లించేందుకు ఎన్ని ప్రయత్నాలుచేసినా, ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత అంశాన్ని తాము వదలిపెట్టబోమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. అసెంబ్లీ లాబీలో.. ఫార్ములా-ఈ రేసు, టీడీఆర్ ప్రక్రియ, నియోజకవర్గాల పునర్విభజన వంటి పలు అంశాలపై స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్షంపై అక్రమ కేసులు బనాయిస్తోందని మండిపడ్డారు. ఫార్ములా-ఈ రేసు వ్యవహారంలో అభూత కల్పనలు సృష్టిస్తోందని విమర్శించారు. "ఈ ప్రాజెక్టు వల్ల వారం రోజుల్లోనే రాష్ట్రానికి రూ.700కోట్ల ఆర్థిక ప్రయోజనం కలిగిందని అంతర్జాతీయ సంస్థలే నివేదికలిచ్చాయి. మేము పంపిన రూ.45కోట్లు అక్కడి బ్యాంకులో భద్రంగా ఉన్నాయి. కానీ ప్రభుత్వం మాత్రం రూ. 700 కోట్ల కుంభకోణం అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది." అని ఆయన వివరించారు. రాష్ట్రంలో టీడీఆర్ (ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్) పేరిట అతిపెద్ద కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. టీడీఆర్ ప్రక్రియను సీఎం రేవంత్ తన కుటుంబానికి ఓ 'ఏటీఎం'లా మార్చుకున్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై సమగ్ర విచారణ జరిపిస్తామని హెచ్చరించారు.

### భోజనం.. బొర్రల గురించే మాటలు.. కేటీఆర్ ఛలోక్తి

అసెంబ్లీ లాంజ్‌లో భోజనాల సమయంలో కేటీఆర్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌లు కలిసి భోజనం చేయడం రాజకీయంగా ఆసక్తిని రేపింది. వీరి 'లంచ్ భేటీ'పై మీడియా ప్రతినిధులు ఆరాతీయగా.. "భోజనాలు చేసుకుంటూ ఏమి మాట్లాడుకుంటాం..! భోజనాలు, బొర్రల గురించి మాట్లాడుకున్నాం!" అంటూ కేటీఆర్ తనదైన శైలిలో ఛలోక్తి విసిరారు. 2018 ఎన్నికల్లో 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకోవడం తప్పని కేటీఆర్‌కు సూచించినట్లు రాజగోపాల్‌రెడ్డి వెల్లడించారు.



## జీవన్‌రెడ్డి కాంగ్రెస్‌ను వీడరన్న నమ్మకంతో ఉన్నాం

**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్**

**చిన్న చూపు చూశారనే పార్టీ వీడుతున్నా: జీవన్‌రెడ్డి**

**ప్రజా దీవెన, జగిత్యాల :** 'కాంగ్రెస్‌తో ఉన్న అనుబంధం తెంచుకోవద్దని, పార్టీలో కొనసాగాలని, భవిష్యత్ విషయాలు మళ్లీ చర్చించుకుందామని మాజీ మంత్రి టి.జీవన్‌రెడ్డికి వివరించాం.. ఆయన పార్టీని వీడరన్న నమ్మకంతో వెళ్తున్నాం' అని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. అసంతృప్తితో ఉండి కాంగ్రెస్‌కు రాజీనామా ప్రకటించిన జీవన్‌రెడ్డిని బుజ్జగించడానికి మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆయన నివాసానికి మహేశ్ కుమార్‌గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ వచ్చారు. సుమారు అరగంట పాటు జీవన్‌రెడ్డితో సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కొన్ని విషయాలు జీవన్‌రెడ్డికి ఇబ్బందిగా మారాయన్నారు. ప్రభుత్వం సాఫీగా నడవాలంటే కొన్ని నిర్ణయాలు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే కలిసి వచ్చిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ అభివృద్ధికి ఆకర్షితులయ్యారని తెలిపారు. రాజకీయంగా తీసుకున్న నిర్ణయాలు కొన్నిసార్లు ఇబ్బంది పెడుతుంటాయని, దానిలో భాగంగానే జీవన్‌రెడ్డి కూడా ఇబ్బంది పడ్డారని ఆయన అన్నారు. కాగా, కాంగ్రెస్‌లో 40 సంవత్సరాల సేవను, గత పదేళ్ల ఒంటరి పోరును అధిష్ఠానం చిన్న చూపు చూసిందని జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవం దక్కని చోట ఎలా ఉండాలని ప్రశ్నించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. గతంలో పీసీసీ పదవి తనకు రాకుండా అడ్డుకున్నా బాధపడలేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని సంతోషపడ్డానన్నారు. అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి సీఎం పదవి, అప్పటి సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవులు దక్కాయన్నారు. తాను ఒంటరిగా మండలిలో పోరాటం చేశానని, తనకు ఎందుకు అన్యాయం చేశారని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులపై రాహుల్ గాంధీ ఆలోచనలకు తగ్గట్టుగా నడుచుకోవాలని ఆయన అన్నారు.

### దక్షిణాదికి అన్యాయం జరిగితే ఊర్కోం: మహేశ్ గౌడ్

దేశంలో అసెంబ్లీ నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం అన్యాయం చేస్తే చూస్తూ ఊర్కోబోమని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలు పెంచితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

## పునర్విభజనపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

**జనాభా, ప్రాంతం ప్రాతిపదికన పునర్విభజన జరగదు: రాంచందర్‌రావు**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్)పై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు మండిపడ్డారు. జనాభా, ప్రాంతం ప్రాతిపదికన పునర్విభజన జరగదని, ఈ ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గే పరిస్థితి ఉండబోదని స్పష్టం చేశారు. "నియోజకవర్గాల పునర్విభజన అనేది ప్రతీసారి జనగణన తర్వాత జరిగే రాజ్యాంగబద్ధ ప్రక్రియ... జనగణన పూర్తయిన తర్వాత డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసి, నియోజకవర్గాల పునర్విభజన చేస్తారు. అయితే డీలిమిటేషన్ జనాభా ఆధారంగా మాత్రమే జరుగుతుందని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోంది... దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని, ఉత్తరాది రాష్ట్రాలకు లాభం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ, ఇండీ కూటమి చేస్తున్న ప్రచారం పూర్తిగా అబద్ధం... డీలిమిటేషన్ ప్రక్రియలో దక్షిణ రాష్ట్రాల సీట్లు తగ్గే పరిస్థితి లేదు... న్యాయంగా, సమానంగా అన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం పెరుగుతుంది..." అని ఆయన వివరించారు.

## పునర్విభజనతో మాకే లాభం

**గతంలోనూ కాంగ్రెస్‌కే లాభం జరిగింది**

**అసంతృప్తులకు మంచి అవకాశం: తుమ్మల**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** శాసనసభ, పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే అది కచ్చితంగా అధికార పార్టీకే లాభమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. మంగళవారం శాసనసభ లాబీలో తన ఛాంబర్‌లో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. కేంద్రం నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై ఆయన స్పందించారు. డీలిమిటేషన్ మార్గదర్శకాలు ఎలా వస్తాయో వేచి చూడాల్సివుందన్నారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరుగుతుందని, ముఖ్యంగా అధికార పార్టీలోని అసంతృప్త నేతలను సంతృప్తిపరిచే అవకాశం లభిస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే నియోజకవర్గాల పునర్విభజన జరిగిందని, అప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకే లాభం జరిగిందన్నారు. జనాభా ప్రాతిపదికన అయితే హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో నియోజకవర్గాల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందని తుమ్మల అభిప్రాయపడ్డారు.

## ఈవీల కొనుగోలుపై ప్రభుత్వ ఉద్యోగులకు రాయితీ

**10-20 శాతం డిస్కౌంట్ ఇచ్చేందుకు ముందుకొచ్చిన సంస్థలు**

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**ఎలక్ట్రిక్ వాహనం కొనుగోలు చేసిన సీఎస్ రామకృష్ణారావు**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఈవీ(ఎలక్ట్రిక్ వెహికల్) వాహనాల కొనుగోలుపై తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక రాయితీ లభిస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగులకు 10-20 శాతం రాయితీ ఇచ్చేందుకు మహీంద్ర ఎలెక్ట్రిక్స్, ఆథర్ ఎనర్జీ, గ్రావిటన్ మోటార్స్, ఓలాతో పాటు పలు కంపెనీలు ముందుకు వస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు సచివాలయంలో ఆవరణలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో వివిధ సంస్థల ఈవీలను సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డి, రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి, సమాచార శాఖ కమిషనర్ ప్రియాంక తదితరులతో కలిసి మంత్రి పొన్నం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఈవీల కొనుగోలుపై ప్రభుత్వ ఉద్యోగులకు ప్రోత్సాహం ఇవ్వాలని ఇటీవల నిర్వహించిన రవాణా శాఖ సమీక్షా సమావేశంలో వాహన తయారీదారులను కోరినట్లు తెలిపారు. కంపెనీదారులు ప్రభుత్వ ఉద్యోగులకు 10-20 శాతం డిస్కౌంట్ ఇస్తారని చెప్పారు. హైదరాబాద్ నగరం ఢిల్లీ తరహాలో కాలుష్య కోరల్లో చిక్కుకోకూడదనే ఈవీలను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. రెడ్కో ద్వారా ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజాప్రతినిధులు ఈవీ వాహనాలకు లోన్ తీసుకునేలా చేయాలని ఆర్థికశాఖ మంత్రిని కోరామన్నారు. 15 సంవత్సరాలు దాటిన వాహనాలను స్క్రాపేజీకి పంపిస్తున్నామని, రవాణాశాఖలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని చెప్పారు. 'వాహన్' పోర్టల్‌లో తెలంగాణ చేరిందని, వాహనం కొనుగోలు చేసినప్పుడు షోరూమ్ లోనే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించినట్టు చెప్పారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఈ సందర్భంగా ఓ ఈవీని కొనుగోలు చేశారు. దీంతో ఆయనను మంత్రి అభినందించారు. అనంతరం సీఎస్ మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే ఈవీ పాలసీ తీసుకొచ్చినట్టు వెల్లడించారు.




## రైతుబీమా డబ్బుల కోసం కన్నకొడుకు దాష్టీకం

**తండ్రి, పినతల్లి కుటుంబంపై పెట్రోల్ పోసి నిప్పు**

**ఇద్దరి పరిస్థితి విషమం.. మరో ఇద్దరికి గాయాలు**

**వికారాబాద్ జిల్లా రూప్‌సింగ్ తండాలో దారుణం**

**పరిగి, మార్చి 24 :** ఆస్తి, రైతుబీమా డబ్బుల కోసం కన్నకొడుకే కసాయిలా మారాడు. నిద్రిస్తున్న తండ్రి, పినతల్లి కుటుంబంపై పెట్రోల్ పోసి నిప్పంటించి హత్యాయత్నానికి ఒడిగట్టాడు. వికారాబాద్ జిల్లాలోని పరిగి మండలం రూప్‌సింగ్ తండాలో మంగళవారం ఈ దారుణం చోటు చేసుకుంది. తండాకు చెందిన ఎం.హన్మంత్‌కు ఇద్దరు భార్యలు. మొదటి భార్య నాతిబాయి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఆమె పేరిట వచ్చిన రైతుబీమా డబ్బులు (రూ.5 లక్షలు) హన్మంత్ ఖాతాలో జమయ్యాయి. ఈ డబ్బుతో పాటు, ఆస్తిలో వాటా కోసం నాతిబాయి కుమారుడు అనార్‌సింగ్ తండ్రితో కొంతకాలంగా గొడవ పడుతున్నాడు. ఈ క్రమంలో తనని పట్టించుకోవడం లేదన్న కక్షతో, మొత్తం కుటుంబాన్ని అంతమొందించాలని పథకం పన్నాడు. మంగళవారం తెల్లవారుజామున కుటుంబ సభ్యులంతా నిద్రిస్తున్న సమయంలో అనార్‌సింగ్ బయట నుంచి తలుపులకు తాళం వేశాడు. అనంతరం ఇంటి పైకప్పు రంధ్రం (గవాసు) ద్వారా లోపలికి పెట్రోల్ పోసి నిప్పంటించాడు. మంటలు ఒక్కసారిగా చెలరేగడంతో లోపల ఉన్న హన్మంత్, రెండో భార్య రమణిబాయి (సర్పంచ్), కుమారులు వెంకటేశ్, శివలు బయటకు రాలేక హాహాకారాలు చేశారు. గమనించిన తండావాసులు వెంటనే స్పందించి, వారిని పరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. రమణిబాయి, వెంకటేశ్‌ల పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. హన్మంత్, శివలకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ దారుణానికి ఒడిగట్టిన అనార్‌సింగ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ శ్రీనివాస్ వెల్లడించారు

# అమెరికా ఆపినా.. మేము ఆగము

## అమెరికా ఆపినా.. తాము కొనసాగిస్తామన్న నెతన్యాహు



**వాషింగ్టన్/దుబాయ్/న్యూఢిల్లీ, మార్చి 24:** యుద్ధానికి కాస్త విరామం ఇస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించినా.. ఇజ్రాయెల్, ఇరాన్ దాడులు కొనసాగాయి. ఇరాన్‌లోని టెహ్రాన్, ఇస్ఫహాన్ సహా కీలక ప్రాంతాలపై ఇజ్రాయెల్ యుద్ధ విమానాలతో విరుచుకుపడింది. మంగళవారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు టెహ్రాన్‌లో పేలుళ్లు వినిపిస్తూనే ఉన్నాయి. అమెరికా దాడులు ఆపినా తాము ఇరాన్, లెబనాన్‌పై దాడులు కొనసాగిస్తామని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రకటించారు. లెబనాన్ రాజధాని బీరూట్ శివారు ప్రాంతాలపై ఇజ్రాయెల్ ఉధృతంగా దాడులు చేసింది. ఈ దాడుల్లో మూడేళ్ల చిన్నారి సహా 8 మంది చనిపోయారు. లెబనాన్ దక్షిణ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుంటామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ ప్రకటించారు. ఇరాన్‌లోని ఇస్ఫహాన్, ఖోరామ్‌షెహర్ పట్టణాల్లో గ్యాస్ సరఫరా, విద్యుత్ వ్యవస్థలపై దాడులు జరిగాయని ఇరాన్‌కు చెందిన ఫార్స్ వార్తా సంస్థ వెల్లడించింది. ఇజ్రాయెల్‌లోని టెల్‌అవీవ్, జేరుసలేం, సెంట్రల్ ఇజ్రాయెల్ ప్రాంతాలపైకి ఇరాన్ క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించింది. బెన్ గురియన్ విమానాశ్రయం, హైఫా చమురు కేంద్రం సమీపంలోనూ పేలుళ్లు జరిగాయి. బహ్రెయిన్‌లోని అమెజాన్ వెబ్‌సర్వీసెస్ డేటా సెంటర్‌పై డ్రోన్ దాడి జరిగింది. దీనితో అక్కడి నుంచి అందే సేవలపై ప్రభావం పడిందని అమెజాన్ ప్రకటించింది. యూఏఈలో జరిగిన దాడిలో ఒక సివిల్ కాంట్రాక్టర్ మరణించారని, ఐదుగురు సైనికులు గాయపడ్డారని ఆ దేశ రక్షణ శాఖ తెలిపింది. చమురు క్షేత్రాలున్న తూర్పు ప్రావిన్స్‌పైకి దూసుకొచ్చిన 19 డ్రోన్లను కూల్చేశామని సౌదీ అరేబియా రక్షణ శాఖ ప్రకటించింది. మరోవైపు, హోర్ముజ్‌పై పట్టు సాధించేందుకు అమెరికా మూడు యుద్ధ నౌకల్లో తరలిస్తున్న మెరైన్, యాంఫిబియస్ బలగాలు శుక్రవారం నాటికి పర్షియన్ గల్ఫ్ ప్రాంతానికి చేరుకోనున్నట్టు రక్షణవర్గాలు వెల్లడించాయి. ఇరాన్‌లో విద్యుత్ వ్యవస్థలపై దాడి కోసం ట్రంప్ పెంచిన గడువు అదే రోజుతో ముగుస్తుండటం గమనార్హం.

### యుద్ధానికి సౌదీ, యూఏఈ సిద్ధం!

తమ దేశాల్లోని చమురు, గ్యాస్ వ్యవస్థలపై ఇరాన్ దాడుల నేపథ్యంలో.. అమెరికా మిత్రదేశాలైన సౌదీ అరేబియా, యూఏఈ కూడా యుద్ధంలోకి దిగే అవకాశాలు ఉన్నాయని అమెరికా వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక పేర్కొంది. నిజానికి ఇరాన్‌పై యుద్ధం కోసం సౌదీ అరేబియా తమ దేశంలోని స్థావరాలను వినియోగించుకోవడానికి అమెరికాకు తొలుత అనుమతి ఇవ్వలేదు. కానీ ఇటీవలే సౌదీలోని కింగ్ ఫాహద్ బేస్‌ను వినియోగించుకోవడానికి అంగీకరించింది. మరోవైపు యూఏఈ తమ దేశంలోని ఇరాన్ ఆస్పత్రిని, క్లబ్‌ను మూసివేసింది. తద్వారా యూఏఈ నుంచి సహాయం అందకుండా చేసింది. అంతేగాక బహ్రెయిన్ నుంచి ఇరాన్‌పైకి క్షిపణులు ప్రయోగించినట్టుగా కొన్ని వీడియోలు బయటికి వచ్చాయి. ఈ క్రమంలో అమెరికాకు మద్దతుగా గల్ఫ్ దేశాలు రంగంలోకి దిగుతున్నాయని వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. కాగా.. ఇరాన్‌పై సైనిక చర్యను కొనసాగించాలని ట్రంప్‌ను సౌదీ రాజు మహమ్మద్ బిన్ సల్మాన్ కోరినట్టు న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రచురించింది. గల్ఫ్ దేశాలకు ఇరాన్‌తో ముప్పు ఉందని, ప్రస్తుత ప్రభుత్వం తొలగిపోవాల్సిందేనని బిన్ సల్మాన్ అభిప్రాయపడ్డారని తెలిపింది. అయితే ఈ వార్తలను సౌదీ ప్రభుత్వం ఖండించింది.

### మీరు కన్ను పోగొడితే.. మేం తల తీస్తాం

అమెరికా తనను తాను కాపాడుకునేందుకు తుది గడువు (డెడ్‌లైన్) దగ్గరపడిందని ఇరాన్ మిలిటరీ నూతన సలహాదారు మోహ్సెన్ రెజాయి హెచ్చరించారు. ఇరాన్‌లో మౌలిక సదుపాయాలపై ట్రంప్ దాడులకు తెగబడితే.. మేం అమెరికాను పూర్తిగా స్తంభింపజేస్తామని, గల్ఫ్‌లోని అమెరికా నౌకలను ముంచేస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు ఇరాన్‌కు చెందిన ఐఆర్ఎన్ఏ టీవీలో మోహ్సెన్ ఇంటర్వ్యూ ప్రసారమైంది. ఇజ్రాయెల్ అమెరికాను ఈ యుద్ధంలోకి లాగిందని.. ఇప్పుడు అమెరికా అమెరికా సైనికాధికారులు, ఇజ్రాయెల్ మధ్య అయోమయంలో ఉన్నారని వ్యాఖ్యానించారు. ఇరాన్‌పై ఆంక్షలన్నీ ఎత్తివేసి, నష్టాలకు పరిహారం ఇవ్వాలని.. భవిష్యత్తులో ఇరాన్‌పై దాడులు జరగవని అంతర్జాతీయ స్థాయిలో హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అప్పుడే ఈ యుద్ధం ముగుస్తుందని చెప్పారు. కాగా, ఇరాన్ పూర్తి విజయం సాధించేవరకు తమ సైనిక దళాలు పోరాడుతాయని ఇరాన్ అత్యున్నత సైనిక సమన్వయ కేంద్రం ఖాతమ్ అల్ అన్బియా ప్రతినిధి అలీ అలియాబాదీ ప్రకటించారు.

### మోదీకి ట్రంప్ ఫోన్ కాల్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మంగళవారం సాయంత్రం ప్రధాని మోదీకి ఫోన్ చేశారు. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధంపై చర్చలు జరిపారు. హోర్ముజ్ జలసంధిని తెరిచి ఉంచాల్సిన ఆవశ్యకతపై ఇరువురు నేతలు చర్చలు జరిపారని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ చెప్పారు. యుద్ధం ప్రారంభమైన తరువాత ఇరువురు నేతలు మాట్లాడుకోవడం ఇదే తొలిసారి. అనంతరం మోదీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "అధ్యక్షుడు ట్రంప్ నుంచి ఫోన్ వచ్చింది. పశ్చిమాసియా పరిస్థితిపై ప్రయోజనకరమైన రీతిలో అభిప్రాయాలను పంచుకున్నాం. ఉద్రిక్తతలకు సత్వరమే ముగింపు పలికి, శాంతిని పునరుద్ధరించేందుకు భారత్ మద్దతు ఇస్తుంది. ప్రపంచానికి అత్యవసరమైన హోర్ముజ్ జలసంధిని తెరిచి ఉంచి అందరికీ అందుబాటులోకి తీసుకురావడంతో పాటు సురక్షితంగా ఉంచడం ప్రధానమైన అంశం" అని పేర్కొన్నారు.

### ఇరాన్ సుప్రీం సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రెటరీగా జోల్ఘద్ర్

ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన ఇరాన్ నేషనల్ సుప్రీం సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రెటరీ అలీ లారిజానీ స్థానంలో ఐఆర్‌జీసీ మాజీ కమాండర్ మొహమ్మద్ బఘర్ జోల్ఘద్ర్ నియామకం అయ్యారు. ఇప్పటివరకు ఆయన పార్లమెంటుకు, ప్రభుత్వానికి, సుప్రీంలీడర్‌కు అనుసంధానం కల్పించే ఎక్స్‌పీడియెన్సీ కౌన్సిల్‌కు కార్యదర్శిగా పనిచేశారు.



## యుద్ధంపై మోడీతో ట్రంప్

### ఇరాన్‌తో యుద్ధంపై ట్రంప్ వ్యాఖ్యలు

వాషింగ్టన్, మార్చి 24: అమెరికా రక్షణ మంత్రి, సైనిక దళాల సంయుక్త చీఫ్, సన్నిహిత సలహాదారులు, మరికొందరు ప్రముఖులతో మాట్లాడాకే ఇరాన్‌పై దాడులకు నిర్ణయం తీసుకున్నట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. ముఖ్యంగా యుద్ధం చేద్దామని తొలుత రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ సూచించారని చెప్పారు. ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండవద్దన్నదే అందరి అభిప్రాయమని పేర్కొన్నారు. నిజానికి ట్రంప్ ఏకపక్ష నిర్ణయంతోనే ఇరాన్‌పైకి దాడికి దిగారనే విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో తనది ఏకపక్ష నిర్ణయం కాదని, ఇతరుల సలహాల మేరకే యుద్ధంలోకి దిగాననే భావన కలిగించేలా ట్రంప్ తాజా వ్యాఖ్యలు ఉండటం గమనార్హం. "ఇరాన్ విషయంలో నిర్ణయం తీసుకునే ముందు.. హెగ్సెత్‌ను, జనరల్ కెయిన్‌ను పిలిచాను. ఇంకా సన్నిహితులు, సలహాదారులతో మాట్లాడాను. ఇరాన్ అణ్వాయుధాన్ని తయారు చేయడానికి చాలా దగ్గరగా ఉందని చెప్పాను. మనం దీనిని ఇలా వదిలేయవచ్చని లేదా పశ్చిమాసియాకు వెళ్లి సమస్యను పరిష్కరించవచ్చని వివరించాను" అని ట్రంప్ చెప్పారు. తన పక్కనే ఉన్న రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌ను ఉద్దేశిస్తూ.. "పీట్.. ఈ విషయంలో మొదట స్పందించింది నువ్వే కదా.. ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదని, యుద్ధం చేద్దామని చెప్పావు కదా.." అని పేర్కొన్నారు. ఉపాధ్యక్షుడు వాన్స్ యుద్ధం చేయడం విషయంలో ఏమాత్రం ఆసక్తిగా లేరని ట్రంప్ పేర్కొన్నారు. గల్ఫ్ దేశాలపై ఇరాన్ ఇలా దాడులకు దిగుతుందని తాము ఊహించలేదని.. ఇది చూసి తాము షాక్‌కు గురయ్యామని ట్రంప్ చెప్పడం గమనార్హం. ఇరాన్‌పై దాడులకు ట్రంప్‌పై అమెరికా మీడియా మొఘల్ మర్డోక్, నెతన్యాహు తీవ్రంగా ఒత్తిడి తెచ్చారని బ్లూమ్‌బర్గ్ ఇటీవల కథనం ప్రచురించింది.

## సమర్థవంతంగా సంక్షోభాన్ని ఎదుర్కొందాం

### గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్, నిల్వలపై రాష్ట్రాలు నిరంతరం నిఘా పెట్టాలి

### రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రకటన



**న్యూఢిల్లీ, మార్చి 24:** పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాలకు చెందిన నిపుణులు, అధికారులతో 7 బృందాలను ఏర్పాటు చేసినట్టు ప్రధాని మోదీ తెలిపారు. చమురు, సరఫరా వ్యవస్థలు, ఎరువులు సహా ఇతర అంశాలపై పడే ప్రభావాన్ని ఎదుర్కొనేలా ఈ బృందాలు వ్యూహాలు రచిస్తాయన్నారు. ప్రస్తుత సంక్షోభ సమయాన్ని అవకాశంగా తీసుకునే వారిపై ఉక్కుపాదం మోపుతామని, గ్యాస్ సహా ఇతర ఉత్పత్తుల బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలపై రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం నిఘా పెట్టాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం రాజ్యసభలో ప్రధాని ప్రకటన చేశారు. పశ్చిమాసియా యుద్ధం ప్రపంచ వ్యాప్తంగా ఇంధన సంక్షోభాన్ని సృష్టించిందన్నారు. ఈ నేపథ్యంలో అవకాశం ఉన్న అన్ని మార్గాల ద్వారా గ్యాస్, క్రూడాయిల్ వంటివాటిని సమీకరిస్తున్నట్టు తెలిపారు. ఈ ప్రక్రియ రాబోయే రోజుల్లోనూ కొనసాగుతుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఎరువుల సరఫరాకు ఏర్పాట్లు చేసినట్టు వివరించారు. పశ్చిమాసియా సంక్షోభం ఓ ప్రత్యేక స్వభావం కలిగి ఉందని ప్రధాని అన్నారు. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ఎదురయ్యే ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతికూల పరిస్థితులు చాలా కాలం కొనసాగే అవకాశం ఉందన్నారు.

### ఆర్థిక వృద్ధి కొనసాగుతుంది!

సంక్షోభంతో సంబంధం లేకుండా ఆర్థిక వృద్ధి కొనసాగుతుందని ప్రధాని మోదీ తెలిపారు. "పశ్చిమాసియా యుద్ధం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. చర్చలు, దౌత్యపరమైన అంశాల ద్వారా ఆ ప్రాంతంలో శాంతి నెలకొల్పాలని భారత్ కోరుకుంటోంది. ఈ యుద్ధంతో సంబంధం లేకుండా మన ఆర్థిక వృద్ధి కొనసాగుతుంది." అని మోదీ అన్నారు. యుద్ధాన్ని నిలుపుదల చేసి, హోర్ముజ్ జలసంధిని తెరవాలన్నదే మన లక్ష్యమని తెలిపారు. "సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకునేలా ప్రోత్సహించడమే మన ప్రయత్నం. ఈ సంక్షోభం సుదీర్ఘకాలం కొనసాగితే తీవ్ర పరిణామాలు తప్పవు." అని ప్రధాని వ్యాఖ్యానించారు. కాగా, పశ్చిమాసియా సంక్షోభంపై రాజకీయ పక్షాలతో చర్చించేందుకు కేంద్రం బుధవారం సాయంత్రం 5 గంటలకు సమావేశం ఏర్పాటు చేసింది.

### యుద్ధానికి కరోనాతో పోలికా: రాహుల్

పశ్చిమాసియాలో ప్రస్తుతం నెలకొన్న సంక్షోభాన్ని ప్రధాని మోదీ కొవిడ్-19 నాటి పరిస్థితితో పోల్చడాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తప్పుబట్టారు. పార్లమెంటు భవనంలో మంగళవారం రాహుల్ విలేకరులతో మాట్లాడుతూ భారతదేశ విదేశాంగ విధానం.. 'మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానం'గా మారిపోయిందని విమర్శించారు. "ట్రంప్‌కు కచ్చితంగా మోదీ ఏం చేస్తారో? ఏం చేయరో? తెలుసు. మోదీ రాజీ పడ్డారంటే, మన విదేశాంగ విధానం రాజీ పడినట్టే. ఇది స్పష్టం. ఎల్పీజీ, పెట్రోల్, ఎరువులు..అన్నింటికీ సమస్యలు రానున్నాయి" అన్నారు.



## మతం మారితే ఎస్సీ కులహోదా వర్తించదు

### వారికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం వర్తించదు

### ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం కోర్టు

### పాస్టర్ చింతాడ ఆనంద్ కేసులో సంచలన తీర్పు

**ప్రజా దీవెన, న్యూ ఢిల్లీ:** కుల హ క్కులపై దేశవ్యాప్తంగా చర్చకు దా రితీసే కీలక తీర్పును తాజాగా వెల్ల డించింది. ఈ తీర్పులో క్రైస్తవ మ తంలోకి మారిన వ్యక్తులు ఎస్సీ (షె డ్యూల్డ్ కులాలు) హక్కులను పొం దలేరని స్పష్టంగా పేర్కొంది. ఇప్ప టికే ఈ విషయంలో ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు సమర్థిస్తూ అదే నిర్ణయాన్ని ఖ రారు చేసింది. తన వివరణలో కో ర్టు హిందూ, బౌద్ధ, సిక్కు మతాల కు చెందినవారికే ఎస్సీ హక్కులు వర్తిస్తాయని మరోసారి పునరుద్ఘా టించింది. ఈ కీలక తీర్పును జస్టిస్ పికేమిశ్రా , జస్టి స్ కేవి విశ్వనాథన్ అంజరియాలతో కూడిన ధర్మాసనం వె లువరించింది. ఈ నిర్ణయం భవి ష్యత్తులో మత మార్పిడి, కుల హ క్కులు, సామాజిక న్యాయం వంటి అంశాలపై మరింత చర్చకు దారితీ సే అవకాశశీ లేకపోలేదు. సుప్రీం కోర్టు తీర్పు పూర్వాపరాలు ఇలా ఉన్నాయి...క్రైస్తవ మతం లో కి మారితే ఎస్సీ హోదా కొ న సాగు తుందా అనే అంశం దేశ వ్యాప్తంగా చర్చకు దారి తీసిన ఒక కీలక ప్రశ్నకు సుప్రీంకోర్టు తాజాగా స్పష్టమైన సమాధానం ఇచ్చింది. ఈ తీర్పు భ విష్యత్తులో మతమార్పిడి, రిజర్వే షన్లు, అట్రాసిటీ చట్టాల అమలుపై పెద్ద ప్రభావం చూపనుంది. గుంటూరు జిల్లా పిట్టలవానిపాలెం లో జరిగిన ఒక సంఘటన ఈ చ ర్చకు కారణమైంది. అక్కడ పాస్టర్ గా పనిచేస్తున్న వ్యక్తిపై దాడి జరగ గా, అతను అట్రాసిటీ కేసు నమో దు చేయించాడు. తనకు ఎస్సీ హోదా ఉ ందని పేర్కొంటూ రక్షణ కోరాడు. ఈ కేసును విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం జస్టిస్ ప్ర శాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారియా లు కొన్ని కీలక విష యాలను పరిశీలించారు. బాధితు డు దాదాపు పది సంవత్సరాలుగా క్రైస్తవ మతంలో పాస్టర్‌గా సేవలం దిస్తున్నాడని, ఘటన సమయంలో కూడా ప్రార్థనలు నిర్వహిస్తున్నా డ ని కోర్టు గుర్తించింది. క్రైస్తవ మతంలో కులవ్యవస్థకు స్థా నం లేదని. అందువల్ల, ఎస్సీ వర్గా నికి సంబంధించిన ప్రత్యేక రక్షణ లు, ముఖ్యంగా అట్రాసిటీ చట్టం కింద లభించే ప్రయోజనాలు, మత మార్పిడి తర్వాత వర్తించవని తెలి పింది. ఇంకా ఒక ముఖ్యమైన అం శం తహశీల్దార్ జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రం ఉన్నప్పటికీ, అది మత మార్పిడి తర్వాత ఆటోమే టిక్‌గా రక్షణ ఇవ్వదని కోర్టు పేర్కొం ది. అంటే ఒక వ్యక్తి మతం మార్చు కున్న తర్వాత, అతని సామాజిక స్థితి కూడా చట్టపరంగా మారిపో తుందని ఈ తీర్పు సూచిస్తోంది. ఈ నిర్ణయం కేవలం ఒక కేసుకే పరి మితం కాకుండా భవిష్యత్తులో మ త మార్పిడి చేసుకునే వారి హక్కు లు, రిజర్వేషన్ ప్రయోజనాలు, చ ట్టపరమైన రక్షణలపై పెద్ద చర్చకు దారి తీస్తోంది. ఇప్పుడే ప్రశ్న ఈ తీ ర్పు తరువాత దేశవ్యాప్తంగా ఏ మార్పులు చోటుచేసుకుంటాయని వేచిచూడాల్సి ఉంటుంది. ఏది ఏ మైనా దేశ అత్యున్నత న్యాయస్థా నం వెలువరించిన కీలక తీర్పు సం చలనం రేకెత్తించిందని చెప్పవచ్చు.

## దేశంలో తొలి 'కారుణ్య మరణం'

### ఢిల్లీ ఎయిమ్స్‌లో కన్నుమూసిన హరీష్ రాణా

**న్యూఢిల్లీ, మార్చి 24:** దేశంలో మొట్టమొదటి 'కారుణ్య మరణం' మంగళవారం ఢిల్లీ ఎయిమ్స్‌లో నమోదయింది. సుప్రీంకోర్టు సూచనల మేరకు ప్రాణాధార వ్యవస్థను తొలగించడంతో 13 ఏళ్లుగా కోమాలో ఉన్న హరీష్ రాణా అనే 31 ఏళ్ల యువకుడు కన్నుమూశాడు. పంజాబ్ యూనివర్సిటీలో బీటెక్ చదివిన హరీష్ 2013లో నాలుగంతస్తుల భవనం నుంచి జారి పడ్డాడు. తలకు బలమైన గాయం కావడంతో అప్పటి నుంచి కోమాలో ఉన్నాడు. కోలుకునే అవకాశాలు లేకపోవడంతో కారుణ్య మరణానికి అవకాశం ఇవ్వాలని తల్లిదండ్రులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన ధర్మాసనం అందుకు అంగీకరిస్తూ 11న ఉత్తర్వులు ఇచ్చింది. ఢిల్లీ ఎయిమ్స్‌లో వైద్యులు హరీశ్ ప్రాణాధార వ్యవస్థను తొలగించారు.

## రాజధానిలో బంకులు ఖాళీ

### వదంతులతో అదనపు కొనుగోళ్లు

**హైదరాబాద్ :** పశ్చిమాసియా యుద్ధ పరిణామాల నేపథ్యంలో.. ఇంధన సరఫరాలో తీవ్ర అంతరాయం కలిగిందని.. బంకుల్లో పెట్రోలు, గ్యాస్ కొరత ఏర్పడిందంటూ వ్యాపించిన వదంతులు.. మంగళవారం రాష్ట్ర రాజధానిలో అలజడి సృష్టించాయి. దీంతో ఆందోళన చెందిన వాహనదారులు ఉదయం నుంచే బంకుల వద్ద పెద్దఎత్తున బారులు తీరారు. ట్యాంకులు ఫుల్ చేయించుకోవడంతో పాటు.. పలువురు క్యాన్లలోనూ నింపుకెళ్లారు. దీంతో అనేక బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు దర్శనమిచ్చాయి. మరికొన్నిటిని మూసివేశారు. దీంతో తీవ్ర ఒత్తిడికి లోనైన జనం రోడ్లపై బంకుల కోసం వెతుకుతూ తెరిచి ఉన్న వాటిల్లోకి ఇష్టారాజ్యంగా వాహనాలతో చొరబడ్డారు. అనేక ప్రాంతాల్లో కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. వాగ్యుద్ధాలు పెరగడంతో పోలీసులు రంగంలోకి దిగి పెట్రోల్ బంకుల్లోకి వాహనదారులను పరిమితంగా వదులుతూ ఒత్తిడిని తగ్గించేందుకు ప్రయత్నించారు. అమీర్‌పేట, బంజారాహిల్స్, మెహిదీపట్నం, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, దిల్‌సుఖ్‌నగర్, కోఠి, అబిడ్స్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు సేవలను నిలిపేశాయి. సాయంత్రం నాలుగు దాటిన తర్వాత టోలిచౌకి, బంజారాహిల్స్, లకడీకాపూల్, ఆసిఫనగర్, లంగర్‌హౌస్, బండ్లగూడ, ఎర్రగడ్డ, గచ్చిబౌలి తదితర ప్రాంతాల్లోని బంకుల వద్దకు సైతం వాహనదారులు పెద్ద ఎత్తున రావడంతో ట్రాఫిక్ ఇబ్బందులు మరింత పెరిగాయి. దీంతో ఉద్యోగులు, విద్యార్థులు ఆలస్యంగా గమ్యస్థానాలకు చేరుకోవాల్సి వచ్చింది. పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు బంకుల ముందు బారులు తీరారు. బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని ఐఓసీ పెట్రోల్ బంకు తెరిచిఉండటంతో అక్కడా రద్దీ ఏర్పడింది. రోజు విడిచి రోజు ట్యాంకర్ల ద్వారా బంక్‌లకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ వచ్చేదని, ఇప్పుడు ఐదు రోజులకు ఒకటి కూడా రావడంలేదని బంకుల నిర్వాహకులు తెలిపారు. గ్యాస్ ఏజెన్సీలు, బంక్‌ల నిర్వాహకులు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారంటూ పలువురు వినియోగదారులు ఆరోపిస్తున్నారు.

### పలు రంగాలపై ప్రభావం

పెట్రోల్ కొరత లేదని ప్రభుత్వం, పోలీసు అధికారులు చెబుతున్నప్పటికీ పరిస్థితి అదుపులోకి రాలేదు. దీంతో ఆ ప్రభావం మంగళవారం సాయంత్రానికి నగరంలోని వివిధ రంగాలపై చూపించింది. బైక్ సర్వీసులైన ఓలా, ఉబర్, ర్యాపిడోలు బుక్ అవడంలేదు. రెండు కిలోమీటర్ల దూరానికి బైక్ బుక్ చేసుకోవడానికి ప్రయత్నించినా ఎక్కువ ధర ఇస్తామన్నా స్పందన లేదు. మరోవైపు ఫుడ్ డెలివరీ యాప్‌లు స్విగ్గి, జొమాటోల ద్వారా ఫుడ్ ఆర్డర్లు ఇచ్చినా, అందులో సగానికి పైగా ఆర్డర్లు రిజెక్ట్ అవుతున్నాయి. జూబ్లీహిల్స్ జర్నలిస్టు కాలనీ నుంచి ఓ వృద్ధుడు అపోలో ఆసుపత్రికి వెళ్లడానికి ఆటో, కారు, బైక్ ఏదీ ప్రయత్నించినా ఆయనకు సర్వీస్ లభించలేదు.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# ఏళ్ల తరబడి పెండింగ్ భూసమస్యల శాశ్వత పరిష్కారం

**పదేళ్ళలో మారుమూల గిరిజన ప్రాంతమైన పొగిళ్లను సందర్శించి న న కలెక్టర్**

**చందంపేట మండలం, పొగిళ్ల, కం బాలపల్లి భూ సమస్యల పరిష్కా రానికి తక్షణ చర్యలు**

**ఏప్రిల్ 15 నుండి పొగిళ్ల భూము ల సర్వేకు ప్రత్యేకసర్వేబృందాల ఏ ర్పాటుకు నిర్ణయం**




**ప్రజా దీవెన నల్లగొండ:** నల్లగొండ జిల్లా చందంపేట మండలం పొగి ళ్ల ,కంబాలపల్లిలలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని జి ల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపా రు. మంగళవారం ఆయన దేవర కొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా అ ధికారులతో కలిసి పొగిళ్ల, కంబా లపల్లి గ్రామాలను సందర్శించారు. ముందుగా గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్లు, గ్రామ సమస్య లను గ్రామస్తుల ద్వారా అడిగి తె లుసుకున్నారు. ప్రాథమిక పాఠ శాలను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. వంటగదిని పాఠశాలలో సౌకర్యా లు ,మధ్యాహ్న భోజనం, తదితర వివరాలను పరిశీలించడమే కా కుండా తనిఖీ చేశారు. అసంపూర్తి గా ఉన్న పాఠశాల తరగతిగదితో పాటు, తాగునీరు,కిచెన్ ఇతర ప నులన్నింటిని అమ్మ ఆదర్శ పాఠశా ల కమిటీతో తీర్మానం చేయించి అంచనాలు పంపించి పనులు చేప ట్టి పూర్తి చేయించాలని జిల్లా వి ద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఎలా చదువుతున్నారని విద్యా ర్థు లను ప్రశ్నించడమే కాకుండా, యూనిఫామ్ వేసుకోవాలని చెప్పి విద్యార్థులతో తెలుగు శతకాలు ప ద్యాలు చదివించారు. విద్యార్థులు మధ్యలో బడిమాని వేయకుండా చూడాలని, ఉ పాధ్యాయులు రె గ్యులర్ గా పాఠశాలకు వచ్చేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధి కారిని ఆదేశించారు. అనంతరం పాఠశాల ఆవరణలో గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామంలో ఉన్న భూసమస్యల విష యాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసు కురాగా, గ్రామస్తులతో కలెక్టర్ మా ట్లాడుతూ పొగిళ్ల గ్రామంలో సర్వే నెంబర్ 2లో సుమారు 1056 ఎక రాలు ఉందని, గతంలో డిఫామ్ ప ట్టాలు ఇవ్వడం జరిగిందని, 2023 లో ఎల్ ఆర్ యు పి అమలు సంద ర్భంగా కొంతమంది రైతుల భూ ములకు పట్టాలు రాలేదని, కొంత మంది రైతులకు ఎక్కువ భూమి రి కార్డు కావడం, కొంతమందికి రికా ర్డు కాకపోవడం జరిగాయని, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసు కురాగా, కంబాలపల్లి లో ఇదే విష యమైమోకా సర్వే నిర్వహించడం జరుగుతున్నదని, అక్కడ సర్వే పూర్తయిన తర్వాత ఏప్రిల్ 15 నుండి పొగిళ్లలో భూముల సర్వే తో పాటు, మోక సర్వే నిర్వహించ డం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు సర్వేకు సహకరించాలని, ప్రస్తుతం ఉన్న పట్టాలు, రికార్డుల ఆధారంగా సర్వే నిర్వహించి, మో కాపై ఉన్న రైతుల జాబితాను గ్రా మం పంచాయతీ నోటీస్ బోర్డులో ప్రదర్శించి అభ్యంతరాలు స్వీకరిం చిన అనంతరం, వాటిని పరిష్కరిం చి, పూర్తి విచారణ నిర్వహించిభూ భారతి ద్వారా అర్హులైన రైతులకు పట్టాలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకోగా కంబాలపల్లి నుండి పొగిళ్ల వరకు ఆర్ అండ్ బి రహదారి మరమ్మతు లు చేయించాలని ,సబ్ స్టేషన్ మం జూరు అయిందని వెంటనే పనులు మొదలుపెట్టాలని, గ్రామ సమాఖ్య భవనం మంజూరు కాగా, వివాదా ల కారణంగా నిలిచిపోయిందని, అలాగే పట్టాలతో పాటు, ఫారెస్ట్ భూములకు సంబంధించిన సమ స్యను పరిష్కరించాలని గ్రామస్తు లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువ చ్చారు. గ్రామంలో మహిళలకు స్వయం ఉ పాధి కల్పించేందుకుగాను ప్రభు త్వం అమలు చేసే పథకాలకు దర ఖాస్తు చేసుకోవాలని, సెరికల్చర్ టెంట్ హౌస్, కిరాణా తదితర చి న్న చిన్న వ్యాపారులు నిర్వహించు కునేందుకు ప్రభుత్వము బ్యాంకు ద్వారా రుణం మంజూరు చేస్తుంద ని, అంతేకాక శిక్షణ ఇస్తామని, వీ టిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. తక్షణమే గ్రామ స మాఖ్య భవన నిర్మాణాన్ని చేపట్టా లని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ అంగన్వా డి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చే సి విద్యార్థుల హాజరు రిజిస్టర్, స్టా క్ రిజిస్టర్ను పరిశీలించారు. పిల్ల లతో అంగన్వాడి కేంద్రం ద్వారా ఇ స్తున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి టీ చర్ తో విద్యార్థులకు బోధించే క థలు, ఆట,పాటలు, అన్నింటిని అ డగడమే కాకుండా పిల్లలకు పెట్టే భోజనాన్ని పరిశీలించారు. అంగ న్వాడి కేంద్రానికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా విద్యుత్తు ఇస్తున్నందు న తక్షణమే ఫ్యాను, లైట్లు ఏర్పా టు చేయాలని జిల్లా సంక్షేమ అధి కారిని ఆదేశించారు. ఆ తర్వాత పల్లె దవఖానాను సందర్శించి ప్రజ లకు అందిస్తున్న వైద్య సౌకర్యాల పై ఆరా తీశారు. మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ రెగ్యులర్గా పల్లె దవఖానను సందర్శించాలని ఆదేశించారు. ప్ర స్తుతం నర్సు వైద్య సేవలు అంది స్తున్నదని, రోగం తీవ్రతను బట్టి ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం, లేదా ఆస్పత్రికి పంపించాలని ఆదేశిం చా రు. గ్రామంలో పరిశుభ్రత ఉండేలా చర్యలు చేపట్టాలని సర్పంచ్ జటా వత్ జయేందర్ ను, కార్యదర్శి రవి ని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశిం చారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మం డలం కంబాలపల్లి సర్పంచ్ గోవిం దు నివసిస్తున్న రేకుల వలయం తండాను సందర్శించి అక్కడ పాఠ శాలలో ఉ పాధ్యాయుడు రావడం లేదని తెలుసుకొని తక్షణమే ఉ పా ధ్యాయుడిని ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదే శించారు. అనంతరం కంబాలపల్లి రైతు వేదికలో రైతులు, గ్రామస్తుల తో మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను తెలియజేయాలని కోరగా సర్వేనెంబర్ 50, 37, ఉన్న భూ సమస్యలను పరిష్కరించా లని, గడచిన పది సంవత్సరాల నుండి తమ భూములకు పట్టాలు లేవని, కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చా రు. గువ్వలకుంట లో టీచర్ ను ని యమించాలని, తాగునీటి సమ స్య తీర్చాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఇందుకు జిల్లా కలెక్టర్ మా ట్లాడు తూ భూములు సాగు చేసు కుంటున్న రైతులకు పట్టాపాస్ బు క్కు లు జారీ చేసేందుకు కంబాలపల్లి లో సర్వే నంబర్ 50లో మోకా స ర్వే పూర్తి చేయడం జరిగిందని మంగళవారం నుండి 37 సర్వేనెం బర్ లో ప్రారంభిస్తున్నామని, ఇం దుకు రైతులు పూర్తిగా సహకరిం చాలని, అనంతరం ఒకటి నుండి 49 సర్వే నంబర్లలో ఉన్న సమస్య లను సైతం పరిష్కరిస్తామని, ఉ న్న భూమి కన్నా ఎక్కువ రికార్డు అ యినందున సమస్యలు వచ్చాయ ని, సర్వే పూర్తయిన తర్వాత మో కాపై ఉన్న వారి వివరాలన్ని ఆధా రం చేసుకుని భూభారతి ద్వారా పట్టాలిస్తామని తెలిపారు. ఫారెస్ట్ భూములు సాగు చేసుకుంటున్న రైతుల సమస్యలను తీర్చేందుకు ఇందిర జల ప్రభ కింద బోర్లు, సో లార్ విద్యుత్ వంటివి ఏర్పాటు చే స్తామని కలెక్టర్ తెలిపారు. గ్రామం లో నెలకొన్న ఫారెస్ట్, రెవెన్యూ భూములకు సంబంధించి జాయిం ట్ సర్వే నిర్వహించాలని తహసి ల్దార్ శ్రీధర్ బాబును ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పక్క నే ఉన్న ప్రాథమిక పాఠశాలను తని ఖీ చేశారు. పాఠశాలలో అసంపూర్తి గా ఉన్న తరగతి గదులు, ప్రహరీ నిర్మాణం, తాగునీరు కిచెన్ షెడ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మీ టింగ్ లో తీర్మానం చేసి అంచనా లు రూపొందించి పంపించాలని ని ధులు విడుదల చేస్తామని చెప్పా రు. జిల్లా కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్ డిఓ రమణారెడ్డి, జిల్లా అధి కారులు డిపిఓ శంకర్ నాయక్, డి ఈఓ బిక్షపతి, జిల్లా సంక్షేమ అధి కారి కృష్ణవేణి, ఆర్డబ్ల్యూఎస్ ట్రా న్స్కో, మైనింగ్ తదితర శాఖ అధి కారులు ,చందంపేట తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, తదితర అ ధి కారులతో పాటు ,పొగిళ్ల, కంబాల పల్లి సర్పంచులు తదితరులు ఉ న్నారు.

# తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆకస్మిక తనిఖీ



**ప్రజా దీవెన, తిప్పర్తి:** నల్లగొండ స బ్ డివిజన్ పరిధిలోని తిప్పర్తి పో లీస్ స్టేషన్ త్వరలోనే ప్రజలకు మ రింత చేరువవుతూ ఆధునిక సేవ లతో ముందుకెళ్ళాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి భవిష్యత్ కా ర్యాచరణకు మార్గదర్శక సూచన లు చేశారు. ఈ తనిఖీలో భాగంగా స్టేషన్‌లోని సిబ్బంది పనితీరు, ప్రజలకు అంది స్తున్న సేవలు, పరిధిలోని పరిస్థితు లపై ఆరా తీశారు. ముఖ్యంగా రిసె ప్షన్ మేనేజ్‌మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, రికార్డు విభాగం, లాక్ అప్, ఎస్‌హెచ్‌ఓ గది వంటి విభాగాలను పరిశీలించి, భవిష్యత్తులో ఇవి మ రింత సాంకేతికతతో మెరుగుపడే లా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఇకపై కేసుల దర్యాప్తు వేగం గా, పారదర్శకంగా జరగాలని, నిం దితులకు చట్ట ప్రకారం కఠినశిక్షలు పడేలా సాంకేతిక ఆధారాలను విని యోగించాలని అధికారులు దృష్టి సారించాలన్నారు. ప్రతి కేసును సమగ్రంగా విచారణ చేసి, న్యాయం త్వరితగతిన అందే విధంగా వ్యవస్థను బలోపేతం చే యాలని ఎస్పీ స్పష్టం చేశారు. గ్రా మీణ ప్రాంతాల్లో నేర నియంత్రణ కోసం గ్రామ పోలీస్ అధికారులు రోజువారీ పర్యటనలు నిర్వహిస్తూ ప్రజలతో మమేకం కావడం మరిం త పెంచాలన్నారు. ప్రజా ఫిర్యాదు లపై ఆలస్యం లేకుండా స్పందించే డిజిటల్ వ్యవస్థలను కూడా అభి వృద్ధి చేయాలని వెల్లడించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భా గం గా బ్లూ కోల్ట్, పెట్రో కార్లు మరింత సమర్థవంతంగా పనిచేస్తూ డయ ల్ 100 కాల్స్‌కు క్షణాల్లో స్పందించే లా సాంకేతిక అప్‌గ్రేడ్లు చేపట్టాల న్నారు. సంఘటన స్థలానికి వేగం గా చేరుకునే సామర్థ్యాన్ని పెంచే చ ర్యలు అమలు కానున్నాయన్నా రు. అదేవిధంగా స్టేషన్ పరిధిలో సీ సీటీవీ నెట్‌వర్క్ విస్తరణకు ప్రాధా న్యం ఇస్తూ, ప్రతి ముఖ్య ప్రాంతం నిఘా కళ్ల కిందకు వచ్చేలా చర్య లు చేపట్టేందుకు చర్యలు తీసుకో వాలని తెలిపారు. సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమాలు విద్యా ర్థులు, ప్రజలలో మరింత విస్తృతం గా నిర్వహిశీచాలన్నారు. గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం దందా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై భవిష్యత్తులో మరింత కఠిన చర్య లు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. అలాగే రోడ్డు ప్ర మాదాల నియంత్రణ కోసం డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రై డింగ్, మైనర్ల డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు మరింత కఠినంగా అమ లు చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండడిఎస్పీ శివరాం రెడ్డి, శాలిగౌరారం సీఐ కొం డల్ రెడ్డి, తిప్పర్తి ఎస్.ఐ శంకర్ పో లీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన దేవాలయ కమిటీ కృషితో రామాలయం పెద్ద ఎత్తున అభివృద్ధి



**ప్రజా దీవెన, కోదాడ:** మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో వేంచేసియున్న రామాలయ అభివృద్ధికి 2022లో నూతనంగా ఏర్పడ్డ దేవాలయ కమిటీ కృషితో దేవాలయం పెద్ద ఎత్తున అభివృద్ధి చెంది నిత్య పూజలు అందుకుంటుందని దేవాలయ పాలకవర్గం తెలిపారు కమిటీ తెలిపిన వివరాల ప్రకారం 1976 లో దాతలు ,గ్రామ ప్రజలు, పెద్దల సహకారంతో నిర్మాణం జరిగిందని అప్పటి పాలకవర్గం దేవాలయ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని 2022 లో దేవాలయ నూతన కమిటీ ఏర్పడిన తర్వాత గ్రామ పెద్దలు దాతల సహకారంతో సుమారు 50 లక్షల విరాళాలు సేకరించి దేవాలయ అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ ముఖద్వారం కళ్యాణమండపం, దేవాలయంలో చిన్న చిన్న అభివృద్ధి పనులు నిర్వహించారని ఇంకా పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు అలాగే అప్పటిలో కృష్ణాజిల్లా వీర్లపాడు మండలం తాటి గుమ్మి గ్రామానికి చెందిన బత్తుల నరసమ్మ రామ భక్తురాలు కావడంతో తన ఆస్తిలో నుండి 2ఎకరాల భూమిని అమ్మి స్వామి వారి కళ్యాణ మండపాన్ని నిర్మించారు ఆనాటి నుండి కళ్యాణ మండపంలో స్వామి వారి కళ్యాణం జరగలేదని కళ్యాణమండపం గత పాలకుల నిర్లక్ష్యానికి గురైందని గుర్తు చేశారు నేటి దేవాలయ పాలకవర్గం కళ్యాణమంటపాన్ని సంప్రోక్షణ చేసి కొత్త అంగులతో నిర్మించారని ఏప్రిల్ 27వ తారీకు జరగబోవు స్వామి వారి కళ్యాణం మహోత్సవం కళ్యాణమండపంలో జరుగుతుందని స్వామివారి కళ్యాణం రోజు కులమతాలకు అతీతంగా ప్రజలంతా పీఠలపై కూర్చోవచ్చు తెలిపారు నూతనంగా ఏర్పడిన దేవాలయ కమిటీ చిన్న చిన్న సమస్యలు ఉంటే పెద్దల సమక్షంలో పరిష్కరించుకొని దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు స్వామివారి కళ్యాణం 49 సంవత్సరాలు పూర్తి చేసుకుని 50 వ సంవత్సరం అర్థ శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమానికి గుడిబండ చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కళ్యాణం తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కళ్యాణం అనంతరం దాతల సహకారంతో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని భక్తులు అన్నప్రసాదాన్ని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని తెలిపారు.

# నల్లగొండ న్యాయవాదుల హర్షం

**సీఎం రేవంత్, మంత్రి కోమటిరెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం**



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** తెలం గాణ రాష్ట్రంలో న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు చేయడం హ ర్షణీయమని బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా చైర్మన్ నాంపల్లి నరసింహ అన్నా రు. అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ బి ల్లు క్యాబినెట్ లో ఆమోదం పొం ది న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం కో ర్టు వద్ద సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర రో డ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాం గ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షు డు పొన్నం అశోక్ గౌడ్ ఫ్లెక్సీ లకు పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేయడం ద్వారా పరస్ప రం శు భాకంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గడిచిన పది సంవత్సరాలుగా న్యాయవాదులు ఈ చట్టం అమ లు కోసం పోరాడుతున్నామని గుర్తు చేశారు.ఎట్టకేలకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఆ మోదించి ఈ చట్టం అమలు అ య్యే విధంగా చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ప్రజల పక్షాన న్యాయం కోసం పని చేసే న్యాయవాదులకు ఈ చట్టం ఎంతో ఉపయోగపడుతుందని తె లిపారు. ఈ సందర్భంగా ముక్తకం ఠంతో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తె లిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ ఎండి అఫ్రోజ్ ఖాన్, న్యాయవాదు లు నేతి రఘుపతి, నాంపల్లి భా గ్య,సత్తయ్య, నాగిరెడ్డి, ప్రసన్న, లె నిన్ బాబు, శంకరయ్య, దుర్గాప్ర సాద్, ఆవుల ప్రేమ్ సుందర్ తది తరులు పాల్గొన్నారు.

# కోదండ రామాలయంలో కళ్యాణ వేడుకలకు ఏర్పాట్లు

**ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్, ఆలయ ధర్మకర్తలు.**



**ప్రజా దీవెన,కోదాడ :** పట్టణంలో శ్రీ కోదండరామ స్వామి దేవాలయ కళ్యాణ మండపం ప్రాంగణంలో శ్రీరామనవమి వేడుకల సందడి మొదలైంది. మార్చి 27 వా తారీకు శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లీశ్వరి, కమిషనర్ రమాదేవి,మున్సిపల్ కౌన్సిలర్లు, ఆలయ ధర్మకర్తలు నాగుబండి రంగా, రంగనాథ్ లు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ కళ్యాణ మండప ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా మండప ప్రాంగణంలో జీవనోపాధి కొనసాగిస్తూ వ్యాపారాలు నడుపుకుంటున్న వారు కూడా స్వామి వారి కళ్యాణ మహోత్సవనికి సహకరించి భాగస్వామ్యులు కావాలని తెలిపారు.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA

# ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్య సంరక్షణ

## నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి





**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** ప్రకృతి సంబంధిత వ్యవసాయ ఉ త్పత్తులను ప్రోత్సహించడం ద్వా రా ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చని జి ల్లా అదనప కలెక్టర్ వై అశోక్ రెడ్డి అన్నారు. " ఇన్నో యాత్ర " కార్య క్రమంలో భాగంగా నల్గొండ జిల్లా కు విచ్చేసిన విద్యార్థులు,స్టార్టప్ ర్లతో మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆయన స మావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడు తూ ఇన్నో యాత్ర ద్వారా నూతన ఆలోచనలు ప్రోత్సహించేందుకు వివిధ జిల్లాల్లో అవగాహన సద స్సులు నిర్వహించి విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం,స్టార్టప్ అవకాశాలు మరియు స్వయం ఉపాధిపై మార్గం నిర్దేశం అతుందని తెలిపారు. నల్గొండ జిల్లా జిల్లాలో నాటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించిన తర్వాత నీటిపారుదల శాతం పెరిగి వ్యవసాయం ఎక్కువగా ఆధారపడి జీవించారని తదుపరి హరితహారం ద్వారా వరి ఆధునిక వంగడాలు జిల్లాలో ఎక్కువ ఉపయోగించడం జరుగుతుందని ప్రస్తుతం ఆసియా ఖండంలోనే నల్గొండ జిల్లా నుంచి అత్యధిక బియ్యం సరఫరా చేయబడటం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయంలో వాడుతున్న రసాయనాల వల్ల భూసారం దెబ్బ తినటంతో పాటు ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలుగుతుందని వ్యవసాయం నుండి రసాయనలను తొలగించి జీవ రసాయనాలను ఉపయోగించి రైతులకు ప్రకృతి తో మమైకమయ్యే చిరు, తృణ, వాణిజ్య పంటలు లాంటి ఆధునిక వ్యవసాయం చేసేలా యువత సృజనాత్మక ఆలోచనలను అందించాలని కోరారు. రైతులు పండించే పంటలను ఎక్కువ రోజులు నిల్వ ఉండెలా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడంలో పాటు, రైతులు తమ ఉత్పత్తులను విక్రయించేందుకు మార్కెటింగ్ అవకాశాలపై యువత నూతన ఆవిష్కరణలను ఆవిష్కరించాలని సూచించారు. తదుపరి సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ మండలం అంజలిపురం గ్రామానికి చెందిన స్టార్టపర్ అశోక్ రూపొందించిన ఎనిమిది రకాల టూల్స్ రైతులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఇప్పటికే మూడు వేల మంది రైతులు వాటిని ఉపయోగిస్తున్నారని చదువులో మధ్యలో ఆగిపోయి వ్యవసాయంలో యాంత్రికరణ పై ఆసక్తి ఉన్న విద్యార్థులకు శిక్షణ ఇచ్చి రైతులకు ఉపయోగపడే యంత్రాలను రూపొందిస్తున్నామని, అట్టి యంత్రాలపై అమెరికాలో ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, హర్టికల్చర్ అధికారి అనంతరెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ డీ ఈ సంపత్ కుమార్, డిఆర్డిఏ ఏపీడి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తమ శాఖలకు సంబంధించి రైతులకు, మహిళా సంఘాలకు, ప్రజలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు చేకూర్చే వాటిపై యువత శ్రద్ధ పెట్టి నూతన ఆవిష్కరణలను ఆవిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ డి ఎం దు ర్గా రావు,ఇనోయాత్ర నిర్వాహకులు యాని, ఇనోయాత్ర విద్యార్థులు స్టార్టపర్లు,తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు టీకా జిల్లా ప్రచార రథం ప్రారంభం

### టీకా అమలుతో పాటు ,పరిపూర్ణ టీకా ప్రయోజనాలకు ప్రజల్లో అవగాహన కల్పించాలి: కుసుమ



**ప్రజా దీవెన, కోదాడ:** పట్టణం లో ని ప్రాంతీయ పశువైద్యశాల నుండి గాలి కుంటు టీకా జిల్లా ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించిన కోదాడ మున్సిపల్ చైర్మన్ యెర్నేని కుసుమవెంకటరత్నం బాబు. అనంతరం మాట్లాడుతూ గాలికుంటు టీకా పై జిల్లా ప్రజలకు అవగాహన నిమిత్తం ఊరూరా తిరిగడానికి ఇలా ప్రచార రథం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఎంతో ఖర్చు చేస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తుంటాం కాని కొన్ని సార్లు వాటి గురించి ప్రజల్లో అవగాహన కల్పించడంలో విఫలమైతే అనుకున్న లక్ష్యాలను అందుకోలేమని అన్నారు. దేశంలో పశువుల్లో గాలికుంటు వ్యాధి మహమ్మారిని సమూలంగా అంతరింపజేయడానికి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా ఏకకాలంలో నిర్వహిస్తున్న గాలికుంటు టీకా కార్యక్రమం గ్రామ గ్రామాన పశుపోషకులకి మరియు ప్రజలకు అవగాహన కల్పించడానికి జిల్లాలో ఏర్పాటు చేసిన ఈ గాలికుంటు టీకా జిల్లా ప్రదాత రథం ఊరూరా తిరిగి ప్రచారం చేసి గాలికుంటు టీకా కార్యక్తమాన్ని విజయవంతం చేస్తుందని అన్నారు.

అనంతరం జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక అధికారి డా బోడేపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ గాలికుంటు టీకా ప్రచారం కోసం ఏర్పాటు చేసిన జిల్లా ప్రచార రథం మంగళవారం నుండి జిల్లాలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తుంది అన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించి ఊరిలో ఉన్న అన్ని పశువులకు టీకాలు వేయించేలా అవగాహన కల్పించాలని తెలిపారు కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ , కుసుమ వైస్ చైర్ పర్సన్ మల్లేశ్వరి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్,గ్రంథాలయ కమిటీ చైర్మన్ వంగవీటి రామారావు కమిషనర్ రమాదేవి లకు అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ముఖ్య అతిథులకు పూల బకెన్ లను అందించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, గ్రంథాలయాల చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య, మున్సిపాలిటీ 6 వ వార్డు కౌన్సిలర్ నాగేంద్రమ్మ, ప్రముఖ లాయరు కె యల్ ఎన్ ప్రసాద్ , సిబ్బంది రాజు చంద్రకళ , కర్ణ, సాగర్, రాజేష్ పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ప్రజా బాట..

### హైదరాబాద్ రూరల్ జోన్ సీఈ బాలస్వామి.



**శాలిగౌరారం, :** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కొరకు మారుమూల గ్రామాల్లో ప్రజా బాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని హైదరాబాద్ విద్యుత్ రూరల్ జోన్ సీఈ బాలస్వామి అన్నారు. నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం జాలోనిగూడెం, వద్దిపాముల గ్రామాల్లో ప్రజా బాటలో భాగంగా సీఈ బాలస్వామి పర్యటించారు. ఈ సందర్భంగా అయన పలు ట్రాన్సపార్మార్లను, విద్యుత్ లైన్లను పరిశీలించారు. విద్యుత్ వినియోగదారులతో మాట్లాడారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా నిరంతరం విద్యుత్ సరఫరా అందిస్తున్నామన్నారు. అయన వెంట నల్గొండ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, డీఈ ప్రసాద్ రావు,నకిరేకల్ ఏడీఈ సురేష్ కుమార్,శాలిగౌరారం ఏఈ శ్రీధర్,సర్పంచులు కేతిరెడ్డి లీలా, కట్టగూరి సురేందర్ రెడ్డి, ఉపసర్పంచులు భాషా,భీమనపల్లి చందు,

నాయకులు చామల జైపాల్ రెడ్డి, జమ్ము అశోక్,చెరకు జానయ్య, రెండు చంద్రు,పులిగిల్ల లక్ష్మయ్య, చెరుకు ఉపేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**ప్రజాదీవెన, నల్లగొండ టౌన్:** నల్లగొండ జిల్లా కేంద్ర ఆర్టీసీ బస్టాం డ్ ఆవరణలో క్రెడాయ్ నల్గొండ కమిటీ అద్వర్యంలో చలివేంద్రం ఏ ర్పాటు చేయడం చాలా అభినంద నీయమని నలగొండ నగరపాలక సంస్థ మేయర్ బుర్రి చైతన్య శ్రీని వాస్ రెడ్డి అన్నారు. ఈ చలివేంద్రాన్ని మాజీ మునిసిపల్ చైర్మెన్, క్రెడాయ్ ప్రేసిడెంట్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధులు గా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్టాండు కు వచ్చే ప్రయాణికుల దాహార్తిని తీర్చే చలివేంద్రంతోపాటు రోజుకు ఒకరి చొప్పున మజ్జిగ సైతం పంపిణి చేయనున్నట్లు చెప్పారు. నల్గొండ ఉమ్మడి జిల్లా లో నల్గొండ బం స్టాం డ్ పెద్దదని ఈ బస్సాండ్ ను ఆధు నిక బస్టాండ్ గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి సహకారంతో ఏర్పాట్లు చేస్తు న్నామని అన్నారు. ఇందుకు గాను కోటి యాభై లక్షల నిధులు మంత్రి మంజూరు చేశారని తెలిపారు. దీం తో రెండు ప్లాట్ ఫామ్ లతో పాటు టాయిలెట్స్ ను ఏర్పాటు చేయను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్.టి.సి ఆర్.యం. జానీ రెడ్డి, డి.యం.వెంకట రమణ, డిప్యూటీ మేయర్ ఆమేర్, మాజీ మునిసిప ల్ వైస్ చైర్మెన్ అబ్బగొని రమేష్ గౌ,క్రెడాయ్ రాష్ట్ర కార్యదర్శి బండా రు ప్రసాద్, క్రెడాయ్ ఎలైట్ ప్రేసిడెంట్ ఆమంచి రాజలింగం, క్రెడాయ్ చైర్మెన్. ఐ.బి.సి.ఛానల్ మేనేజింగ్ డైరక్టర్ ఏచూరి భాస్కర్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి మనో హర్, కోశాధికారి దూదిపాల వెం కట్ రెడ్డి, కార్పొరేటర్ పిల్లి కృష్ణమ రాజు, శ్రీనివాస్ రెడ్డి, సివి ల్ ఇంజ నీర్ పృధ్వి రాజ్, వంగాల అనిల్ రెడ్డి,మామిడాల రామారావు తది తరులు పాల్గొన్నారు.

# క్షయ రహిత జిల్లా కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్

**ప్రజా దీవెన, చందంపేట:** ప్రపంచ క్షయ దినం మార్చ్ 24 సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చం దం పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతి థిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధి కారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లా డుతూ క్షయ రహిత జిల్లా కోసం ప్ర జలు భాగస్వామ్యంతో ప్రతి ఒక్క రు కృషి చేయాలని ఆయన కోరా రు. ఈసందర్భంగా టీబీ ముక్త్ భా రత్ అభియాన్ రెండవ దశ వంద రోజుల కార్యక్రమంను అయన ప్రా రంభించాడు జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉచిత మొబైల్ ఏ ఐ చెస్ట్ ఎక్స్ రే స్క్రీనింగ్ క్యాంప్స్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మం లో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లు డాక్టర్ రాహుల్, డాక్టర్ దీప వివిధ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ వేణుగో పాల్ రెడ్డి, డాక్టర్ కృష్ణకుమారి డా క్టర్ రవి ప్రసాద్ చందంపేట సర్పం చ్ మహ్మద్ సాదిక్ ప్రాథమిక ఆరో గ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ రా జేష్ , జిల్లా క్షయ నివారణ కార్యక్ర మం సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొ న్నారు. - జిల్లా లో క్షయ నిర్మూలన కార్యక్రమం లో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి అవార్డు లు, ప్రశంస పత్రాలు అందించారు.

# అంబారిపేటలో బడి బాట ర్యాలీ




**శాలిగౌరారం :** శాలిగౌరారం మండలం అంబారిపేట లోని మండల పరిషత్ యూపిఎస్ స్కూల్ లో ఉపాధ్యాయులు, గ్రామస్థులు బడి బాట ర్యాలీ నిర్వహించారు. వచ్చే విద్యా సంవత్సరం లో ఈ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధన,ఇంటర్ నెట్ , ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యోగా, విద్యార్థులకు సాంస్కృతిక అంశాలపై మరియు విజ్ఞాన శాస్త్రం అనే అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కరపత్రాల ద్వారా అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుంచు నర్సింహ,ఉపసర్పంచ్ యేశబోయిన నాగరాజు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. దేవాయాణి, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ జీసస్ బ్రోచర్ విడుదల




**ప్రజా దీవెన ,కోదాడ:** గుడ్ ఫ్రైడే ఈస్టర్ పండగల సందర్భంగా ఏర్పాటుచేసిన రంప జీసస్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం స్థానిక బాప్టిస్ట్ చర్చ్ నయా నగర్ నందు పాస్టర్లు విడుదల చేశారు ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని కలిసికట్టుగా ఐక్యమత్యంతో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి కోదాడ నియోజకవర్గం వ్యాప్తంగా క్రైస్తవులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు ఈ సందర్భంగఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోర్ కమిటీ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, డిసిప్లిన్ కమిటీ చైర్మన్, రెవ. డాక్టర్ వి యేసయ్య, వైస్ చైర్మన్ గుడిబండ ఎషయ్య, కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ అధ్యక్షులు బ్రదర్ రామారావు, గౌరవ సలహాదారు డేవిడ్ రాజారావు వర్క్ ఇన్ ప్రెసిడెంట్ రమేష్, శ్రీనివాసగౌడ్, సెక్రటరీ కొర్నేలీ, పాస్టర్ పాలు చారి, మోతే ప్రెసిడెంట్ లాజర్, పాస్టర్ యూత్ అధ్యక్షులు సురేష్,పాస్టర్ రూపస్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట బార్ అధ్యక్షుడిగా రెండవ సారి ఎన్నికైన సూదగాని శ్రీహరి



యాదాద్రి : యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశంల జరిగినది ఇట్టి సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు ఇతర సభ్యులను ఏక గ్రీవంగ్ అందరూ కలసి ఎన్నుకోవటం జరిగినది. అధ్యక్షుడిగా సూదగాని శ్రీహరి, ఉపాధ్యక్షులు గా పెంట రమేష్ మరియు సారాశి సంతోష, ప్రధాన కార్యదర్శిగా అయిరేని కృష్ణ, సహాయ కార్యదర్శి గా దండమేని గణేష్, క్రీడలు మరియు సాంస్కృతిక కార్యదర్శిగా బి. రేణుక, కార్యవర్గ సభ్యులు గా కనకరాజు మరియు నవితలను ఎన్నుకోవటం జరిగినది. ఇట్టి సమావేశానికి సీనియర్ న్యాయవాదులు గుడ్ల స్వామి, రాజిరెడ్డి, గొట్టిపాముల సాయికృష్ణ, డప్పు వీరస్వామి మొదలగు న్యాయవాదులు హాజరయ్యారు.

# మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా బండారు శంకర్ గౌడ్

**శాలిగౌరారం :** శాలిగౌరారం మండలం రామగిరి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బండారు శంకర్ గౌడ్ మండల గౌడ సంఘం అధ్యక్షులు గా నియమితులయ్యారు. హైదరాబాద్ ఫిలింనగర్ లోని రాష్ట్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు గట్టు రామచంద్రయ్య గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు వంగ సదానందం గౌడ్ మండల అధ్యక్షులు గా బండారు శంకర్ గౌడ్ కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్ గౌడ్, గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్కాపురి శ్రీకాంత్ గౌడ్, వివిధ జిల్లాల తెలంగాణ గౌడ సంక్షేమ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. మండలం లో గౌడ సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు.




# ఐపీఎల్ 2026లో కొత్త రూల్

## బంతి మార్పుపై బీసీసీఐ కీలక నిర్ణయం

ఐపీఎల్ 2026 సమరానికి కౌంట్‌డౌన్ మొదలైపోయింది. మార్చి 28 నుంచి మైదానంలో పరుగుల వరద పారనుంది. ప్రతి ఏటా ఐపీఎల్‌లో ఏదో ఒక కొత్త నిబంధన వచ్చి ఆటతీరును మార్చేస్తుంటుంది. గతంలో వచ్చిన ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ లాగా ఈసారి భారీ మార్పులేవీ లేకపోయినా, బౌలర్లకు ముఖ్యంగా సెకండ్ ఇన్నింగ్స్ వేసే టీమ్స్‌కు ఊరటనిచ్చేలా బీసీసీఐ ఒక సరికొత్త బాల్ రూల్‌ను తీసుకొచ్చింది. ఈ నిబంధన వల్ల మ్యాచ్‌లు మరింత ఆసక్తికరంగా మారనున్నాయి. క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. ఐపీఎల్ 2026లో బంతి వినియోగానికి సంబంధించి అంపైర్లకు మరిన్ని అధికారాలు కల్పించారు. మ్యాచ్ జరుగుతున్నప్పుడు బంతి ఎక్కడైనా పోయినా లేదా దాని ఆకారం పూర్తిగా దెబ్బతిన్నా, అంపైర్లు వెంటనే దాన్ని మార్చేయవచ్చు. అయితే, ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే.. పాత బంతికి బదులు కొత్త బంతిని ఇవ్వరు. ఆ బంతి ఎన్ని ఓవర్ల పాటు వాడబడిందో, దాదాపు అదే స్థితిలో ఉన్న మరో పాత బంతిని అంపైర్లు ఎంపిక చేస్తారు. ఈ నిర్ణయం తీసుకునే ముందు బ్యాటర్లకు, ఫీల్డింగ్ కెప్టెన్‌కు అంపైర్లు సమాచారం అందిస్తారు. రాత్రి పూట జరిగే మ్యాచ్‌లలో సెకండ్ ఇన్నింగ్స్ బౌలింగ్ చేసే జట్లకు మంచు అనేది పెద్ద శాపంగా మారుతుంటుంది. బంతి తడిచిపోవడం వల్ల బౌలర్లకు గ్రిప్ దొరకదు, ఫలితంగా బ్యాటర్లు సులభంగా పరుగులు చేసేస్తారు. ఈ సమస్యను పరిష్కరించడానికి బీసీసీఐ ఒక వినూత్న నిబంధన తెచ్చింది. దీని ప్రకారం, రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేసే జట్టు 10 ఓవర్లు ముగిసిన తర్వాత ఒక్కసారి బంతిని మార్చమని అంపైర్లను కోరవచ్చు. ఈ అవకాశం ఇన్నింగ్స్ మొత్తంలో కేవలం ఒక్కసారి మాత్రమే ఉంటుంది. దీనివల్ల బౌలర్లు మంచు ప్రభావాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చు. బంతి మార్చమని కోరడానికి ఫీల్డింగ్ జట్టు ఒక ముఖ్యమైన షరతును పాటించాల్సి ఉంటుంది. బంతిని కేవలం ఓవర్ పూర్తయిన తర్వాతే మార్చాలి. ఓవర్ మధ్యలో బంతిని మార్చడానికి అంపైర్లు అనుమతించరు. అంతేకాకుండా, బంతిని మార్చడానికి మంచు ఉండాలనే నిబంధన ఏమీ లేదు. కేవలం బంతి పట్టు దొరకడం లేదని లేదా పరిస్థితి బాగోలేదని భావిస్తే కెప్టెన్ ఈ అభ్యర్థన చేయవచ్చు. అయితే, ఈ సందర్భంలో కూడా అంపైర్లు పాత బంతికి దాదాపు దగ్గరగా ఉండే మరో బంతినే ఇస్తారు తప్ప సరికొత్త బంతిని ఇవ్వరు. ఫీల్డింగ్ టీమ్ అడిగినప్పుడు కాకుండా, ఒకవేళ మ్యాచ్ మధ్యలో బంతి పరిస్థితి మరీ దారుణంగా తయారైందని అంపైర్లు భావిస్తే,

వారు తమకు తోచినప్పుడు బంతిని మార్చే అధికారం కలిగి ఉంటారు. ఐపీఎల్ వంటి హై వోల్టేజ్ టోర్నమెంట్‌లో ప్రతి పరుగు, ప్రతి వికెట్ ముఖ్యం కాబట్టి, ఆటలో పారదర్శకత, సమానత్వం కోసం ఈ రూల్స్ తీసుకొచ్చారు. ముఖ్యంగా టాస్ గెలిచి సెకండ్ బ్యాటింగ్ ఎంచుకునే జట్లకు ఉన్న అడ్వాంటేజ్‌ను ఈ రూల్ కొంతవరకు అడ్డుకునే అవకాశం ఉంది, దీనివల్ల పోటీ మరింత రసవత్తరంగా మారుతుంది.

# రూ. 15 వేల కోట్లకు అమ్ముడైన రాజస్థాన్ రాయల్స్!



రాజస్థాన్ రాయల్స్ అమ్మకం ప్రక్రియ ఎట్టకేలకు పూర్తయింది. కల్ సోమాని నేతృత్వంలోని కన్సార్టియం 1.63 బిలియన్ డాలర్లకు జట్టును కొనుగోలు చేసింది. ఈ క్రమంలో 1 బిలియన్ డాలర్లకు అమ్ముడైన తొలి ఐపీఎల్ జట్టుగా ఆర్ఆర్ నిలిచింది. కల్ సోమాని కన్సార్టియానికి వాల్‌మార్ట్ కుటుంబానికి చెందిన అమెరికన్ వ్యాపారవేత్త రాబ్ వాల్టన్, అలాగే ఎంఎఫ్ఎల్ జట్టు డెట్రాయిట్ లయన్స్‌లో మెజారిటీ వాటాలు కలిగిన హాంప్ కుటుంబం నుంచి ఆర్థిక మద్దతు లభించింది. ఐపీఎల్ చరిత్రలోనే ఇది అత్యంత ఖరీదైన డీల్. ఈ డీల్‌తో రాజస్థాన్ రాయల్స్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఫ్రాంచైజీగా నిలవనుంది.ఐపీఎల్ 2026 ముగిసిన తరువాత కొత్త యాజమాన్యం బాధ్యతలను స్వీకరించనుంది. గతంలో సంజీవ్ గోయెంకాకు చెందిన ఆర్‌పిఎస్‌జి గ్రూప్ లక్నో సూపర్ జెయింట్స్‌ను 940 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయగా.. టొరెంట్ గ్రూప్ గుజరాత్ టైటాన్స్‌లో 67 శాతం వాటాను 575 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. అమెరికాకు చెందిన పారిశ్రామికవేత్త అయిన సోమాని ఇప్పటివరకు రాజస్థాన్ రాయల్స్‌లో మైనారిటీ వాటాను కలిగి ఉన్నారు. ఆయన 2021లోనే రాజస్థాన్ రాయల్స్‌లో కొంత పెట్టుబడులు పెట్టారు. ఇక తాజాగా ఇప్పుడు మొత్తం 100 శాతాన్ని దక్కించుకున్నారు. అరిజోనాకు చెందిన సొమానీ.. డేటా ప్రైవసీ, ఎడ్‌టెక్, క్రీడా సాంకేతికత తదితర రంగాల్లో 15 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న ఎంట్రప్రెన్యూర్. ఆయన ఇంట్రాఎడ్జ్, ట్రూయో, ఏఐ, అకాడెమియన్ వంటి సంస్థలకు ఫౌండర్. అంతేకాకుండా మోటార్ సిటీ గోల్ఫ్ క్లబ్‌కు సహ-యజమాని, టిఎమ్ఆర్‌డబ్ల్యూ స్పోర్ట్స్, టిజిఎల్ గోల్ఫ్ లీగ్‌లలో తొలి పెట్టుబడిదారులలో ఒకరు.

# పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు గాయం?

## ముంబై ఇండియన్స్‌లో టెన్షన్!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ మార్చి 28న ప్రారంభం కానుంది. ఐపీఎల్ ప్రారంభానికి కొన్ని రోజులు మాత్రమే ఉంది. సరిగ్గా ఈ సమయంలో ముంబై ఇండియన్స్‌ను టెన్షన్ పెట్టే ఒక వార్త వచ్చింది. స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్‌పై ఇంకా క్లారిటీ లేదు. ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలోని ముంబై తన మొదటి మ్యాచ్‌ను మార్చి 29న వాంఖడే స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఆడనుంది. జస్ప్రీత్ బుమ్రా ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన బౌలర్లలో ఒకడు. తన బౌలింగ్, యార్కర్లతో మ్యాచ్ స్వరూపాన్ని మార్చగలడు. అతడి బౌలింగ్‌లో దిగ్గజ బ్యాటర్లు కూడా మానసిక ఒత్తిడికి లోనవుతారు. ఇటువంటి పరిస్థితుల్లో అతడు నిజంగానే గాయపడ్డాడా, అందుకే ముంబై క్యాంపులోకి ఇంకా చేరలేదని ప్రచారం జరుగుతోంది. 2021 నుండి ఒక్కసారి కూడా ఫైనల్‌కు చేరుకోని ముంబై ఇండియన్స్‌కు బుమ్రా గాయం, ఫిట్‌నెస్ చాలా ముఖ్యమైన అంశం. ఐపీఎల్ 2026 కోసం ముంబై ఇండియన్స్ ఇప్పటికే ప్రాక్టీస్ మొదలుపెట్టింది. అయితే నివేదికల ప్రకారం, జస్ప్రీత్ బుమ్రా ప్రస్తుతం కర్ణాటకలోని బీసీసీఐ 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'లో ఉన్నాడు. అందిన సమాచారం ప్రకారం, బుమ్రా ఇంకా ట్రైనింగ్ క్యాంప్‌లో చేరలేదు. అయితే బుమ్రా ఏదైనా గాయంతో బాధపడుతున్నారా లేదా కేవలం రొటీన్ చెకప్ కోసం అక్కడ ఉన్నాడా అనేదానిపై స్పష్టత లేదు. 2024 నుంచి హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. 2024లో జట్టు పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానానికే పరిమితమైంది. గతేడాది జట్టు ప్లేఆఫ్స్ వరకు చేరుకుంది కానీ, ఫైనల్‌కు కూడా చేరలేదు. ముంబై ఇండియన్స్ తన ఆరో టైటిల్ కోసం కొన్నేళ్లుగా ఎదురుచూస్తోంది. ఆ 5 ఐపీఎల్ టైటిల్స్ రోహిత్ శర్మ కెప్టెన్సీలో ముంబై సాధించింది. జస్ప్రీత్ బుమ్రా 2013 నుండి ముంబై ఇండియన్స్ తరపున ఆడుతున్నాడు. బుమ్రా ఐపీఎల్ లో 145 మ్యాచ్‌ల్లో 183 వికెట్లు పడగొట్టాడు. ఇందులో రెండుసార్లు 5 వికెట్ల ప్రదర్శన చేశాడు.

# ఎడ్వర్డ్స్ స్థానంలో డేవిడ్ పేన్

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్ 2026కి ముందు కీలక నిర్ణయం తీసుకుంది. గాయంతో ఈ సీజన్ ప్రారంభానికి ముందే తప్పుకున్న ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ స్థానంలో మరో పేసర్‌ను తీసుకుంది. ఎడ్వర్డ్స్ స్థానంలో ఇంగ్లాండ్ సీనియర్ బౌలర్ డేవిడ్ పేన్‌ను తీసుకుంది. ఈ విషయాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. 35 ఏళ్ల డేవిడ్‌ను సన్‌రైజర్స్ 1.5 కోట్లకు దక్కించుకుంది. ఇంగ్లాండ్ తరుపున డేవిడ్ కేవలం ఒకే ఒక వన్డే మ్యాచ్ ఆడాడు. అయితే.. టీ20 ఫార్మాట్‌లో డేవిడ్‌కి అపారమైన అనుభవం ఉంది. 233 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. 8.03 ఎకానమీతో 304 వికెట్లు పడగొట్టాడు. ఇటీవల బిగ్ బాష్ లీగ్‌లోనూ డేవిడ్ అద్భుతమైన ప్రదర్శన చేశాడు. ఆరు మ్యాచ్‌ల్లో 11 వికెట్లు పడగొట్టి తన జట్టు పెర్త్ స్కార్చర్స్ టైటిల్ అందుకోవడంలో డేవిడ్ కీలక పాత్ర పోషించాడు. ఫైనల్ మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సైతం అందుకున్నాడు. తన నాలుగు ఓవర్ల కోటాలో 18 పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లు తీశాడు. ఇక ఐపీఎల్ 2026 మార్చి 28న ప్రారంభం కానుంది. కాగా.. ఆరంభ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తలపడనుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం ఈ మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది.





# వారి జ్ఞాపకార్థం సీట్లు రిజర్వ్

గత ఏడాది ఐపీఎల్ టైటిల్ గెలిచిన సంబరాల్లో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. వారికి కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఘన నివాళి అర్పించనున్నాయి. ఆ విషాద ఘటనలో మరణించిన వారి జ్ఞాపకార్థం స్టేడియం లోపలి ప్రధాన ద్వారం వద్ద ఒక ప్రత్యేక స్మారక ఫలకాన్ని ఏర్పాటు చేశాయి. దానికి తోడుగా ప్రాణాలు కోల్పోయిన ఆ 11 మందికి గుర్తుగా స్టేడియంలో 11 సీట్లను శాశ్వతంగా రిజర్వ్ చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు సమాచారం. న్యూస్18 ఇంగ్లీష్ కథనం ప్రకారం.. భవిష్యత్తులో జరిగే ఐపీఎల్, అంతర్జాతీయ మ్యాచ్‌లకు సైతం ఆ సీట్లను టికెట్ల రూపంలో విక్రయించరు. మృతుల పట్ల అత్యున్నత గౌరవసూచకంగా ఆ ప్రదేశాన్ని పూర్తిగా ప్రత్యేకంగా ఉంచుతారు. ఆటను ప్రాణంగా ప్రేమించే అభిమానుల కోసం ఫ్రాంచైజీ, క్రికెట్ బోర్డు కలిసి ఇలాంటి ఒక భావోద్వేగ నిర్ణయం తీసుకోవడం క్రీడా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తమ తొలి కప్పును ముద్దాడిన ఆనందంలో ఉన్న ఆర్సీబీ జట్టుకు, అభిమానులకు ఆ నాటి సంఘటన తీరని శోకాన్ని మిగిల్చిందని క్రీడా పండితులు విశ్లేషిస్తున్నారు. స్మారక ఫలకం ఏర్పాటు చేసిన విషయాన్ని కర్ణాటక క్రికెట్ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ ప్రసాద్ అధికారికంగా ధృవీకరించారు. అయితే సీట్ల రిజర్వేషన్ అంశంపై ఆయన స్పష్టత ఇవ్వలేదు. ఆ విషాద ఘటనను తలుచుకుంటేనే ఇప్పటికీ ఎంతో బాధగా ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా మేనేజింగ్ కమిటీ, ఇతర భాగస్వాములతో కలిసి ఆ 11 మంది మృతుల జ్ఞాపకాలను గౌరవించాలని చర్చించినట్లు తెలిపారు. పాత గాయాలను రేపడం తమ ఉద్దేశం కాదని, క్రికెట్ కోసం ప్రాణాలు వదిలిన ఆ అమాయక అభిమానులను ఎప్పటికీ గుర్తుంచుకోవాలనే ఉద్దేశంతోనే ఈ స్మారక ఫలకాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.

ఐపీఎల్ 2026 సీజన్ మార్చి 28న అట్టహాసంగా ప్రారంభం కానుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న ఆర్సీబీ తమ తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందు చిన్నస్వామి స్టేడియంలో మృతుల జ్ఞాపకార్థం ఒక నిమిషం పాటు మౌనం పాటించనున్నారు. అదే సమయంలో మైదానంలోని భారీ స్క్రీన్లపై ఆ 11 మంది పేర్లను ప్రదర్శిస్తారు. మరోవైపు గత ఏడాది జరిగిన చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భద్రతా పరంగా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం స్టేడియంలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఒక మాక్ డ్రిల్ నిర్వహించారు. గురువారం నాడు సుమారు 500 మంది వాలంటీర్లతో మ్యాచ్ రోజు వాతావరణాన్ని తలపించేలా మరో భారీ మాక్ డ్రిల్ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు.ఇటీవల కర్ణాటక ప్రభుత్వం నియమించిన ప్రత్యేక నిపుణుల కమిటీ చిన్నస్వామి స్టేడియంలో భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించింది. అన్నీ సక్రమంగా ఉన్నాయని నిర్ధారించిన తర్వాతే ఐపీఎల్ 2026 మ్యాచ్‌ల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాబోయే సీజన్‌లో ఆర్సీబీ తమ సొంత గడ్డపై మొత్తం ఏడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా, అందులో ఐదు మ్యాచ్‌లకు చిన్నస్వామి స్టేడియం ఆతిథ్యం ఇస్తుంది. మిగిలిన రెండు మ్యాచ్‌లను రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ స్టేడియంలో ఆడుతారు. అదనపు సమాచారాన్ని పరిశీలిస్తే.. 17 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఆర్సీబీ తొలిసారిగా ఐపీఎల్ కప్పు గెలవడంతో ఉద్వేగానికి లోనైన లక్షలాది మంది అభిమానులు ఒక్కసారిగా స్టేడియం వైపు దూసుకురావడమే ఆనాటి తొక్కిసలాటకు ప్రధాన కారణం. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా క్రౌడ్ మేనేజ్‌మెంట్, బారికేడింగ్ వ్యవస్థను ప్రభుత్వం మరింత పటిష్టం చేసింది.

# తిలక్ వర్మ ముంబై ఇండియన్స్ పెద్ద దిక్కు

## టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్

ఐపీఎల్ చరిత్రలో ఐదు టైటిల్స్ నెగ్గిన తొలి జట్టు ముంబై ఇండియన్స్ ). తొలి ఐదేళ్లలో ఒక్క టైటిల్ కూడా నెగ్గని ముంబై.. 2013లో తొలిసారి ఛాంపియన్‌గా నిలిచింది. ఆ తర్వాత 2015, 2017, 2019, 2020లలో మరో నాలుగు టైటిల్స్ నెగ్గింది. ఈ ఐదు టైటిల్స్ కూడా రోహిత్ శర్మ కెప్టెన్సీలోనే రావడం విశేషం. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ సమీపిస్తున్న తరుణంలో జట్ల బలాబలాలు, ఆటగాళ్ల ప్రదర్శనపై విశ్లేషణలు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ముంబై ఇండియన్స్ జట్టు గురించి చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ముంబై జట్టులో రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ వంటి దిగ్గజ బ్యాటర్లు ఉన్నప్పటికీ, రాబోయే సీజన్‌లో ఆ జట్టుకు అత్యుత్తమ బ్యాటర్‌గా మరో ప్లేయర్‌ను ఎంపిక చేశాడు. తన యూట్యూబ్ ఛానెల్‌లో ఐపీఎల్ 2026 అంచనాల గురించి మాట్లాడుతూ అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముంబై ఇండియన్స్ జట్టులో ఎంతోమంది మ్యాచ్ విన్నర్లు ఉన్నారని, కానీ తిలక్ వర్మ ఒక 'కంప్లీట్ ప్యాకేజీ' అని ఆయన కొనియాడారు. "చాలామంది రోహిత్ శర్మ విధ్వంసం గురించి లేదా సూర్యకుమార్ యాదవ్ 360 డిగ్రీల ఆట గురించి మాట్లాడుకుంటారు. కానీ నా దృష్టిలో ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ తరఫున అత్యధిక పరుగులు చేసే ఆటగాడిగా, అత్యంత ప్రభావవంతమైన బ్యాటర్‌గా తిలక్ వర్మ




నిలుస్తాడు" అని అశ్విన్ పేర్కొన్నారు. తిలక్ వర్మ గత కొన్ని సీజన్ల నుండి ముంబై ఇండియన్స్ జట్టులో కీలక సభ్యుడిగా ఎదిగారు. ఒత్తిడిలోనూ ప్రశాంతంగా ఆడుతూ జట్టును ఆదుకోవడంలో తిలక్ చూపించే పరిణతి అద్భుతమని అశ్విన్ విశ్లేషించారు. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై జట్టులో మిడిల్ ఆర్డర్‌కు తిలక్ వర్మ వెన్నెముకగా మారాడని, అతడి బ్యాటింగ్ శైలి జట్టుకు అవసరమైన సమతుల్యతను ఇస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ అద్భుతమైన ఆటగాళ్లు అనడంలో సందేహం లేదని, అయితే తిలక్ వర్మ ఇన్నింగ్స్‌ను నిర్మించే తీరు, అవసరమైనప్పుడు గేర్ మార్చి భారీ షాట్లు ఆడే సామర్థ్యం అతడిని ప్రత్యేకంగా నిలబెడతాయని అశ్విన్ వివరించారు. ముఖ్యంగా స్పిన్నర్లను ఎదుర్కోవడంలో తిలక్ వర్మకు ఉన్న పట్టు, మైదానం నలుమూలలా బంతిని తరలించే టెక్నిక్ అతడికి అదనపు బలాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. 2022లో ముంబై ఇండియన్స్ జట్టులోకి ప్రవేశించినప్పటి నుండి తిలక్ వర్మ వెనక్కి తిరిగి చూడలేదు. వరుసగా ప్రతి సీజన్‌లోనూ 300కు పైగా పరుగులు చేస్తూ తన విలువను చాటుకున్నాడు. ఐపీఎల్ ప్రదర్శన ఆధారంగానే భారత జాతీయ జట్టులో కూడా చోటు సంపాదించుకున్నాడు. అశ్విన్ చేసిన ఈ వ్యాఖ్యలు తిలక్ వర్మపై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచుతున్నాయి. "తిలక్ కేవలం ఒక సీజన్ ప్లేయర్ కాదు, అతను భారత క్రికెట్ భవిష్యత్తు. ముంబై ఇండియన్స్ అతడిని తమ కోర్ గ్రూప్‌లో ఉంచుకోవడం ఆ జట్టు చేసిన అత్యుత్తమ నిర్ణయం. 2026 సీజన్ తిలక్ వర్మ కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుంది" అని అశ్విన్ ధీమా వ్యక్తం చేశారు.ఐపీఎల్ 2026 వేలంలో ముంబై ఇండియన్స్ తమ కీలక ఆటగాళ్లను నిలుపుకున్నప్పటికీ, అశ్విన్ అంచనా వేసినట్లుగా తిలక్ వర్మ నిజంగానే రోహిత్, సూర్యలను మించి రాణిస్తాడా అనేది వేచి చూడాలి. ఏదేమైనా, ఒక అనుభవజ్ఞుడైన ఆటగాడి నుండి ఇటువంటి ప్రశంసలు దక్కడం తిలక్ వర్మ ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తుందనడంలో సందేహం లేదు.

# అట్లీ-అల్లు అర్జున్ కాంబోపై భారీ అంచనాలు
## సోషల్ మీడియాలో లయన్ పోస్టర్‌పై ఆసక్తి



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు మాస్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'ఎఎ22'పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా సౌత్‌తో పాటు నార్త్ ఇండియాలోనూ భారీ హైప్‌ను క్రియేట్ చేసింది. అయితే ఇప్పటివరకు ఈ చిత్రానికి సంబంధించిన ఎలాంటి అధికారిక ప్రమోషనల్ కంటెంట్ విడుదల చేయకుండా మేకర్స్ గట్టి సీక్రసీని మెయింటైన్ చేస్తున్నారు. ఇటీవల అట్లీ తన సోషల్ మీడియాలో షేర్ చేసిన లయన్ పోస్టర్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆ పోస్టర్‌లో సింహం ముఖం రెండు వేర్వేరు భాగాలుగా కనిపించడం విశేషం. దీనితో సినిమాలో అల్లు అర్జున్ డ్యూయల్ రోల్‌లో కనిపించనున్నారా? లేక ఒక క్లిష్టమైన, మల్టీ-లేయర్డ్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారా? అన్న సందేహాలు అభిమానుల్లో మొదలయ్యాయి. అట్లీ పోస్టర్‌కు జతచేసిన 'నీలా ఎవరూ ఉండలేరు, అదే నీ శక్తి' అనే క్యాప్షన్ మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇది హీరో పాత్రలో ఉన్న విభిన్న కోణాలను సూచిస్తోందని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ సుమారు రూ.600 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తోంది. ఈ స్థాయి వ్యయంతో రూపొందుతున్న ఈ సినిమా భారతీయ సినిమా చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలిచే అవకాశముంది. అల్లు అర్జున్ ఇప్పటికే పాన్-ఇండియా స్టార్‌గా తన స్థాయిని నిరూపించుకోగా, అట్లీ తన మాస్ కమర్షియల్ టేకింగ్‌తో వరుస విజయాలు అందుకున్న దర్శకుడు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో, ట్రేడ్ వర్గాలు ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు పెట్టుకున్నాయి. బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని భావిస్తున్నారు. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఏప్రిల్ 8న ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ విడుదల చేసే అవకాశముందని సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, అభిమానులు మాత్రం ఆ తేదీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే అట్లీ షేర్ చేసిన లయన్ పోస్టర్ నిజంగానే అల్లు అర్జున్ పాత్రపై హింట్ ఇస్తుందా? లేక ఇది కేవలం ఆసక్తి రేకెత్తించే ప్రమోషనల్ స్ట్రాటజీనా? అన్నది తెలియాలంటే టీజర్ రిలీజ్ వరకు వేచి చూడాల్సిందే.



# పెద్ది టీజర్ కోసం అభిమానుల ఆసక్తి

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది' పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో చరణ్ రఫ్ అండ్ మాస్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇటీవల విడుదలైన ఈ సినిమా రెండో సింగిల్ 'రై రై రా రా' సోషల్ మీడియాలో సంచలనం సృష్టించగా.. ముఖ్యంగా రామ్ చరణ్ ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. మరోవైపు ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ప్రస్తుతం గచ్చిబౌలి స్టేడియంలో క్రూషియల్ షెడ్యూల్‌తో బిజీగా ఉంది చిత్ర యూనిట్. నాలుగు రోజుల పాటు ఈ షెడ్యూల్ షూటింగ్ జరగనుందని సమాచారం. ఇక పెద్ది సినిమా నుంచి టీజర్ రిలీజ్‌కు రెడీ అవుతున్నారు మేకర్స్. అఫీషియల్ కన్ఫర్మేషన్ లేకపోయినా, రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27న పెద్ది టీజర్ విడుదలయ్యే అవకాశం ఉంది. అయితే, చరణ్ బర్త్ డేకి మరో మూడు రోజుల సమయం మాత్రమే ఉంది. కానీ, ఇప్పటి వరకు పెద్ది టీమ్ నుంచి టీజర్ గురించి ఎలాంటి అప్డేట్ లేదు. మెగాభిమానులు మాత్రం ఈసారి తమ అభిమాన హీరో బర్త్ డేని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకోబోతున్నారు. మార్చి 26 సాయంత్రం నుంచి హైదరాబాద్ శిల్పకళా వేదికలో గ్రాండ్ ఈవెంట్ ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ వేడుకకు రామ్ చరణ్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని గ్రాండ్ సక్సెస్ చేయడానికి సిద్ధమవుతున్నారు. పెద్ది చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా.. నార్త్ అమెరికాలో మార్చి 26 నుంచి అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నాయి. ఇక్కడి నుంచి పెద్ది సౌండ్ గట్టిగా ఉంటుందని నమ్ముతున్నారు మెగాభిమానులు.



# శ్రీదేవి వారసత్వాన్ని జాన్వీ కొనసాగించగలదా

టాలీవుడ్ లో అతిలోక సుందరిగా చిరస్థాయిగా నిలిచిన శ్రీదేవి రేంజ్ కు ఆమె కుమార్తె, యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ చేరుకుంటుందా? అనే చర్చ ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఒకప్పుడు తెలుగు సహా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీని తన అందం, అభినయంతో శాసించిన శ్రీదేవి వారసత్వాన్ని జాన్వీ కపూర్ కొనసాగించగలదా అనే ప్రశ్న అభిమానుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. శ్రీదేవి 1970లో మా నాన్న నిర్దోషి చిత్రంతో తెలుగు తెరకు పరిచయమై, 1978లో వచ్చిన పదహారేళ్ల వయసుతో స్టార్ డమ్ అందుకున్నారు. అనంతరం ఆమె వెనక్కి తిరిగి చూసుకోకుండా వరుస విజయాలతో టాప్ ప్లేస్ లో నిలిచారు. తెలుగులో దాదాపు 100కి పైగా చిత్రాల్లో నటించిన ఆమె.. నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు వంటి దిగ్గజాల సరసన సందడి చేశారు. చిరంజీవి, నాగార్జున, వెంకటేష్ సహా పలువురు సీనియర్ స్టార్ హీరోలతో నటించి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆమె నటించిన జగదేక వీరుడు అతిలోక సుందరి, వేటగాడు, ప్రేమాభిషేకం, కార్తీక దీపం, క్షణం క్షణం వంటి చిత్రాలు ఆమెను టాప్ ప్లేస్ కు చేర్చాయి. ఇక ఇప్పుడు జాన్వీ కపూర్ తన కెరీర్‌ను అదే స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. ఆ విషయంపైనే ఇప్పుడు చర్చ జరుగుతోంది. బాలీవుడ్ లో ఇప్పటికే తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న ఆమె, ఇప్పుడు టాలీవుడ్ పై పూర్తి దృష్టి సారించినట్లు అర్థమవుతోంది. తెలుగులో ఆమె తొలి చిత్రం దేవర కాగా.. అందులో జూనియర్ ఎన్టీఆర్ సరసన నటించి మంచి గుర్తింపు అందుకుంది. డెబ్యూతో హిట్ కూడా సాధించారు. ఇప్పుడు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న పెద్ది చిత్రంలో కూడా జాన్వీ హీరోయిన్ గా ఎంపిక కావడం విశేషం. దేవర షూటింగ్ లోనే ఆఫర్ రావడం గమనార్హం. పెద్ది మూవీ ఇప్పుడు విడుదలకు సిద్ధమవుతుండగా, టాలీవుడ్ లో ఆమెకు అవకాశాలు మరింత పెరగనున్నట్లు తెలుస్తోంది. అయితే జాన్వీ కపూర్ భవిష్యత్తులో మరిన్ని పాన్ ఇండియా స్టార్ హీరోలతో పని చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ముఖ్యంగా అల్లు అర్జున్, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో నటించాలని ఆమె ఆసక్తి చూపుతున్నట్లు సోషల్ మీడియాలో జోరుగా చర్చ జరుగుతోంది. ఇప్పటికే అల్లు అర్జున్ తో ఓ ప్రాజెక్ట్ పై చర్చలు జరుగుతున్నాయని, దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న చిత్రంలో జాన్వీ కనిపించనుందని టాక్ వినిపిస్తోంది. మొత్తానికి వరుసగా స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ టాలీవుడ్ లో తన ప్లేస్ ను స్ట్రాంగ్ గా మార్చుకోవాలని జాన్వీ కపూర్ కృషి చేస్తోంది. అయితే శ్రీదేవి రేంజ్ కు చేరుకోవడం అంత సులభం కాదని చెప్పాలి. అయినప్పటికీ సరైన కథలు, పాత్రలు ఎంచుకుంటూ ముందుకు సాగితే జాన్వీ కూడా తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించే అవకాశం ఉందని చెప్పొచ్చు.

# శ్రీలీల ట్రాక్ చూసేందుకు మహిళల ఆసక్తి
## ఉస్తాద్ 'ఉస్తాద్ భగత్ సింగ్‌పై హరీష్ శంకర్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా దర్శకుడు హరీశ్ శంకర్ తెరకెక్కించిన చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. తాజాగా దీని ప్రచారంలో భాగంగా హరీశ్ శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినిమాకు వస్తున్న స్పందనపై ఆయన మాట్లాడుతూ.. సెకండ్ హాఫ్‌లో వచ్చే శ్రీలీల ఎపిసోడ్ మహిళా ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోందని తెలిపారు. 'నిజం చెప్పాలంటే.. రెండో భాగంలో శ్రీలీల ట్రాక్ చూడటం కోసమే మహిళలు భారీగా థియేటర్లకు వస్తున్నారు. పవన్ కల్యాణ్‌ను రెండు గంటల పాటు అభిమానులు వారు కోరుకున్నవిధంగా చూసుకోదగ్గ చిత్రమిది. కుటుంబ ప్రేక్షకులందరూ కలిసి ఆస్వాదించేలా ఉంది. నేను ఈ చిత్రం విషయంలో చాలా సంతోషంగా ఉన్నాను' అని అన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ మూవీలో పవన్‌కు జోడీగా శ్రీలీల, రాశీఖన్నా నటించగా.. పార్తీబన్ విలన్ పాత్రలో కనిపించారు.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA